RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 108 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శుక్రవారం,అక్టోబర్,17,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 108 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Friday,October,17,2025 | PAGES : 8 RS : 4 /- |



ట్రంప్‌కు లొంగిపోయిన

## మోడీ

**పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం**

**ఎక్స్ వేదికగా విపక్షనేత రాహుల్ విమర్శలు**

న్యూఢిల్లీ,అక్టోబర్1: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ప్రధాని మోడీ లొంగిపోయారని విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నా, మోడీ నుంచి సమాధానం లేదన్నారు. ఈ బెదిరింపు చర్యల్లో భాగంగానే అమెరికా భారత్‌పై పెద్దఎత్తున సుంకాల్ని విధించిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు తలొగ్గి రష్యా నుంచి ఆయిల్‌ని కొనుగోలును నిలిపివేస్తున్నట్లు తనకు హామీ ఇచ్చిందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్‌కి మోడీ భయపడిపోయారని రాహుల్ ఆరోపించారు.




బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని

# ఊరట

- స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ
- పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లాలని సూచన
- హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం
- 50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య
- ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ

న్యూఢిల్లీ,అక్టోబర్16 : సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్ఎల్‌పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండిం గ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చుని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది.



రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ మోడ్‌లో

**5,566 కిమీ రోడ్ల నిర్మాణానికి**

## కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- లోకల్ ఎన్నికల్లో పోటీకి ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేస్తూ నిర్ణయం
- మెట్రో సెకండ్ ఫేజ్‌పై కమిటీ ఏర్పాటు
- ధాన్యం కొనుగోళ్లపై కీలక నిర్ణయం..

**హైదరాబాద్,అక్టోబర్,16, తెలంగాణ దిశ :** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ రోజు జరిగిన కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ వానాకాలంలో 1.48 లక్షల మెట్రిక్ టన్నులధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్పత్తి. ఇందులో రాష్ట్రంలో 80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌరసరఫరాల విభాగం అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది.. మరో 15 లక్షల మెట్రిక్ టన్నులుసేకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. వానకాలం సీజన్లో పండించిన ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో వెంట వెంటనే జమ చేయాలని నిర్ణయం తీసుకుంది. కలెక్టర్లు, అదనపుకలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని.. ప్రతి కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ, సమన్వయానికి ఒక్కో అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది.



## 'బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు'

**హైదరాబాద్,అక్టోబర్,16, తెలంగాణ దిశ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రకస్తేలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో బీసీ సంఘాల నేతలతో సమావేశం అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. 'కుల సర్వేకు ఆద్యులు రాహుల్ గాంధీ. స్వాతంత్ర్యం అనంతరంశాస్త్రీయబద్ధంగా కుల సర్వే నిర్వహించి అఫిషియల్ డాక్యుమెంట్ ఇచ్చాం.కామారెడ్డి డిక్లరేషన్‌కే కట్టుబడి ఉన్నాం.బీసీ రిజర్వే షన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.తెలంగాణ బీసీ జేఏసీబంద్‌కు మద్దతు ఇస్తున్నాం. బంద్ విజయవంతం కావా లి.బీసీబంద్‌తో కనువిప్పు కలగాలి.అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకువచ్చి మోకాలడ్డు పడుతున్నారు.రాహుల్ గాంధీ ఎవరి వాటా వారికి నినాదం.. ఉద్యమంగా మారింది. రాహుల్ గాంధీ నినాదంగొప్ప వరంబీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయ పరంగా పోరాడుదాం.రాజకీయాలు ఎన్నికల వరకే. రిజర్వేషన్ల విషయ ంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది. రిజర్వేషన్ల 9వ షెడ్యూల్ చేర్చే విషయ ంలో ప్రధాని మోదీని అడిగేందుకు బీజేపీ నేతలు ఎందుకు జంకుతున్నారు.



**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..**

## ఓట్ల అక్రమాల పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు

- ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ పిటిషన్
- పిటిషన్‌ను పరిశీలిస్తున్నట్లు ఈసీ చెప్పిందన్న హైకోర్టు
- అందుకే ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** జూబ్లీహిల్స్ నియోజ కవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఈరోజు విచా రణ ముగించింది. ఈ పిటిషన్‌ను చట్ట ప్రకారం పరిశీలిస్తున్నా మని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిం దని, ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హైకోర్టు సీజే ధర్మాసనం ఉత్త ర్వుల్లో పేర్కొంది. పిటిష నర్ల తర ఫున సుప్రీంకోర్టు సీనియ ర్ న్యాయ వాది దామా శేషాద్రి నాయు డవాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయని, ఇలా 1942 కు పైగా ఓట్లను గుర్తించినట్లు తెలిపారు. నియోజక వర్గానికి సంబ ంధం లేని 12 వేల కు పైగా ఓట్లను గుర్తించినట్లు చెప్పారు. అనుమానాస్పద ఓట్లు, బోగస్ ఓట్లు, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్ల వివరాలను ఈ నెల 13న ఎన్నికలఅధి కారులదృష్టికి తీసుకు వెళ్లినా పట్టించు కోలేదని అన్నారు.



ఆ ఉద్యోగులందరికీ

## లేఆఫ్‌లు..

**ట్రంప్ మరో షాకింగ్ నిర్ణయం**

వాషింగ్టన్: అగ్రరాజ్యానికి రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలోదూకుడు పెంచారు. ఇప్పటికే గత అధ్యక్షుడు జోబైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ డజన్ల కొద్దీ కార్యనిర్వాహక ఆదేశాలను (ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు) జారీ చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్ లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.

## అంగన్వాడీ కేంద్రాలకు రూ.156 కోట్లు విడుదల..

**హైదరాబాద్,అక్టోబర్,16, తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలకు శుభవార్త. పోషకాహార పథకం (ఎస్ఎన్‌పీ) కింద సరఫరా చేసిన వస్తువుల బిల్లుల చెల్లింపుల కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ భారీగా నిధులు విడుదల చేసింది. జిల్లాల వారీగా వస్తువులు, కూరగాయలు,గ్యాస్ సరఫరా,ఇంటి అద్దెల వంటి వివిధ ఖర్చుల నిమిత్తం మొత్తం రూ.156 కోట్లను విడుదల చేసినట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ వర్గాలు తెలిపాయి. నిధులు విడుదలైన నేపథ్యంలో, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కీలక ఆదేశాలు జారీ చేసింది.





**హైదరాబాద్, అక్టోబరు 16, తెలంగాణ దిశ :** భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేత కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని మొదలు పెట్టారు. నేరుగా ప్రజల వద్దే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. త్వరలోనే ఆమె జాగృతి జనం బాట పేరుతో రాజకీయ యాత్ర మొదలు పెట్టబోతున్నారు. ఈ నేపథ్యంలోనే తన రాజకీయ ప్రయాణాన్ని.. తన లక్ష్యాలను కవిత మరోసారి వివరించారు. ఈసారి కూడా తనదైన శైలిలో ఆరోపణలు, విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అగ్ర నాయకులు కేటీఆర్, హరీష్ రావు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం చేస్తున్నారు.



కేసీఆర్ ఫొటో లేకుండా

## కవిత యాత్ర



శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న

## మోడీ

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం

పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వంచిన పండితులు

**శ్రీశైలం,అక్టోబర్16, తెలంగాణ దిశ:** కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు.

# సీనియర్ జర్నలిస్టు దశదినకర్మ రోజే భార్య అంత్యక్రియలు



## - పది రోజుల వ్యవధిలో భార్యాభర్తల మృతి దురదృష్టకరం..

## - కుటుంబ సభ్యులను పరామర్శించిన జర్నలిస్టు నేత మామిడి సోమయ్య..



**హైదరాబాద్,అక్టోబర్ 16, (తెలంగాణ దిశ):** ఒకే కుటుంబంలో వరుసగా జరిగిన రెండు మరణాలు విషాదంలో ముంచాయి. సీనియర్ జర్నలిస్ట్ మరణించి దశదిన కర్మ నిర్వహిస్తున్న రోజే భార్య కన్ను మూసిన ఘటన అబ్దుల్లాపూర్ మెట్ లో చోటుచేసుకుంది. భర్త చనిపోయిన పది రోజులకే భార్య గుండె పోటుతో మరణించిన హృదయ విషాదకర సంఘటన పలువురిని కలిచి వేసింది. భార్యా భర్తల మరణం ఓ జర్నలిస్టు కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్ నగర శివారులోని అబ్దుల్లా పూర్ మెట్ కు చెందిన సీనియర్ జర్నలిస్టు మేడపాటి బాబ్జీ(62) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గుండెపోటుతో ఈ నెల 5వ తేదీన మృతి చెందారు. భర్త మరణాన్ని తట్టుకోలేక ఆయన భార్య జయప్రద(58) మనో వేదనతో బెంగ పెట్టుకుని తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈనెల 14వ తేదీ రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. భర్త చని పోయి పది రోజులు (దశదిన కర్మ) కూడా పూర్తి కాకుండానే భార్య మరణించడం ఆ కుటుంబంలో తీరని విషాదం నింపింది. తెల్లవారితే తండ్రి దశదిన కర్మలు చేయాల్సిన పిల్లలు తల్లి అంతక్రియలు చేశారు. ఒక వైపు భర్త దశదినకర్మలు, మరోవైపు భార్య అంత్యక్రియలు జరగడం అత్యంత బాధాకరమని కుటుంబ సభ్యులు, బంధువులంతా కన్నీటి పర్యంతమయ్యారు.

### బాబ్జి కుటుంబ సభ్యులకు పరామర్శ.. ఓదార్చిన జర్నలిస్టు నేత మామిడి సోమయ్య...

ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు బాబ్జీ కుటుంబ సభ్యుల ను సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గురువారం పరామర్శించారు. అబ్దుల్లాపూర్ మెట్ లోని బాబ్జీ ఇంటికి వెళ్లి బాబ్జీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాబ్జీ సతీమణి జయప్రదను పరామర్శించాలనుకుని వెళ్ళిన ఆయనకు ఆమె కూడా రెండు రోజుల క్రితమే మరణించారన్న విషయం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యారు. పది రోజుల వ్యవధిలోనే తల్లిదండ్రులను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను మామిడి సోమయ్య ఓదార్చారు. ఆయన వెంట ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, ఎల్బీనగర్ కోశాధికారి నంబి పర్వతాలు తదితరులున్నారు.

# కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన "విజయ" విద్యార్థి వర్షిత్ రెడ్డి



**కాప్రా, అక్టోబర్ 16, (తెలంగాణ దిశ)** :స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జిఎఫ్) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో కాప్రా విజయ హైస్కూల్ విద్యార్థి ఆర్ఆర్. వర్షిత్ రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో క్రీడా పోటీలు జరిగాయి. ఈపోటీల్లో ఉమ్మడిరంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఫైనల్ అండర్ 14కబడ్డీ బాలుర విభాగంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. కాప్రా విజయ హైస్కూల్ విద్యార్థి ఆర్ఆర్. వర్షిత్ రెడ్డి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థి వర్షిత్ ను పాఠశాల కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్, డైరెక్టర్ కె. వీణ, హెడ్ మిస్ట్రెస్ పద్మావతి, ప్రిన్సిపాల్ వెంగబాబు తదితరులు అభినందించారు.

(కాప్రా, తెలంగాణ దిశ)

# కార్యకర్తల మనోభావాల మేరకే జిల్లా అధ్యక్షుడి ఎంపిక

## - ఏఐసీసీ పరిశీలకురాలు డాక్టర్ అంజలి నింబాల్కర్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16, (తెలంగాణ దిశ):** కార్యకర్తల మనోభావాల మేరకే జిల్లా అధ్యక్షుడి ఎంపిక ఉంటుందని ఏఐసీసీ పరిశీలకురాలు డాక్టర్ అంజలి నింబాల్కర్ అన్నారు. గురువారం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడి ఎంపిక కోసం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ స్థాయి సమావేశం జరిగింది. ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఏఐసీసీ పరిశీలకురాలు డాక్టర్ అంజలి నింబాల్కర్, టీపీసీసీ పరిశీలకురాలు సింగాపురం ఇందిరా ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే,కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు, కార్యకర్తల మనోభావాల మేరకు జిల్లా అధ్యక్షుల ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణమని తెలిపారు. అదే విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేసి రానున్న రోజులలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి, సీనియర్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, కందడి శివా రెడ్డి, అవిజే జేమ్స్, దమ్మని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం నేడు చలో రాజ్ భవన్ విజయవంతం చేయాలి : సిపిఎం

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16, (తెలంగాణ దిశ) :** తెలంగాణలో వెనుకబడిన తరగతుల కు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలను కోరుతూ శుక్రవారం నిర్వహించ తలపెట్టిన చలో రాజభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకటరామయ్య కోరారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని గవర్నర్ ఆమోదించకుండా తొక్కి పెట్టడం అన్యాయమని అన్నారు. అనంతరం ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చి గవర్నర్ కు నివేదించగా దానిని ఆమోదించకుండా పక్కకు పెట్టారని విమర్శించారు. వీధి లేక రాష్ట్ర ప్రభుత్వం జీవో 9 తీసుకొచ్చిందని తెలిపారు. అది కాస్త ఇప్పుడు కోర్టులో స్థానిక సంస్థల ఎన్నికల వాయిదా పడడానికి కారణమైందని వివరించారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించక పోవడం, గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్ ను ఆమోదించకపోవడం వల్లే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియను సంక్లిష్టంగా మార్చిందని తెలిపారు. ఈ సమస్యకు బాధ్యత పూర్తిగా కేంద్ర బీజేపీ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అన్ని పక్షాలను కలుపుకొని 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనకు ముందుకు నడవాలని కోరారు. ఇందు కోసం కేంద్రంపై ఒత్తిడి చేయడానికి సిపిఎం తలపెట్టిన చలో రాజభవన్ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు రాథోడ్ సంతోష్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు బాల పీరు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## - నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి




**నాగారం, అక్టోబర్ 16, (తెలంగాణ దిశ)** :కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నాగారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగారంలోని సుర్వి బాబయ్య గౌడ్ గార్డెన్స్ లో అంగీకార్ 2025 సమావేశానికి మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు ప్రధానమంత్రి స్వనిధి, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ప్రధానమంత్రి అవాస్ యోజన 2.0 వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. లబ్ధిదారుల ఎంపిక విధానం, దరఖాస్తు ప్రక్రియతో పాటు పథకాల ప్రయోజనాలు గూర్చి స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఈ పథకాల వల్ల చేకూరే లబ్ధిని వివరించారు. ప్రజలందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అందరికీ అందుబాటులో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజల ప్రశ్నలకు అధికారులు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి రాజ్, ఎన్వీరాన్ మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, అన్ని వార్డుల వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది తోపాటు స్ట్రీట్ వెండర్లు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలి





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16, (తెలంగాణ దిశ)** :గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడిపీఓ రేణుక అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్ హైదర్‌నగర్ సెక్టర్ ఆర్ పి కాలనీ అంగన్ వాడి కేంద్రంలో పోషణ మాహ్ వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వం చేస్తున్న సేవలను వివరించారు. అదేవిధంగా 0-2 సంవత్సరాల పిల్లలకు వెయ్యి రోజుల న్యూట్రిషన్ ప్రాధాన్యతపై చర్చించారు. ముఖ్యంగా "బాలల పెంపకం", సానిటేషన్, స్వచ్ఛతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాలలలో లెర్నింగ్ డెవలప్‌మెంట్, బ్రెయిన్ డెవలప్‌మెంట్ అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 80 శాతం హాజరు నమోదయింది. 3%-%6 సంవత్సరాల పిల్లల అంగన్వాడీ డ్రాయింగ్ కార్యక్రమాలను ప్రదర్శించారు. తల్లిపాలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. అంగన్ వాడి సూపర్ వైజర్, సహాయ సిబ్బంది అందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ శివం, అంగన్ వాడి టీచర్లు, హెడ్ మాస్టర్, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, నాయకులు, అధికారులు, యుహెచ్ డీఎస్ బృంద సభ్యులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కుషాయిగూడ, అక్టోబర్ 16, (తెలంగాణ దిశ) :** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో ఒత్తిడితో ఉండే పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు ఎంతో దోహదం చేస్తాయన్నారు.


ఈ సందర్భంగా పలువురు పోలీస్ సిబ్బందికి బ్లడ్ టెస్ట్ లు, కంటి పరీక్షలు, డెంటల్, కార్డియో టెస్టులు తదితర పరీక్షలు నిర్వహించారు. తులసి లైఫ్ లైన్ హాస్పిటల్, సోలీస్ హాస్పిటల్, ఎస్ బిఐ లైఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం



జరిగింది. సబ్ ఇన్ స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ వెంకన్న సునీల్ రెడ్డి, సైదులు, సతీష్ విజయ్ లతోపాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా దాచిన రూ. రెండు లక్షల విలువైన బాణసంచా స్వాధీనం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 16, (తెలంగాణ దిశ)** :అక్రమంగా దాచిపెట్టిన సుమారు రూ. 2 లక్షల విలువైన బాణసంచాను బాచుపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నివాస భవనంలో నిల్వ చేసి ఉంచిన బాణసంచాను బుధవారం రాత్రి బాచుపల్లి పోలీసులు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. విశ్వాసనీయ సమాచారం ప్రకారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపేట రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 19లో బాణసంచాను కొందరు వ్యాపారస్తులు అక్రమంగా స్టోర్ చేశారని పోలీసులకు సమాచారం అందింది. నివాసిత భవనాలలో పేలుడుకు అవకాశం ఉన్న బాణసంచా లాంటివి స్టోరేజీ చేయడం కూడదని పలుమార్లు పోలీసులు ప్రచారం నిర్వహిస్తున్న కొందరు వ్యక్తులు ఈ రకంగా పోలీసుల



నిబంధనలను పట్టించుకోకుండా నివాస గృహాలలో బాణసంచా అక్రమంగా స్టోరేజ్ చేస్తుండడం పట్ల పోలీసులు సీరియస్ గా వ్యవహరిస్తున్నారు. బాణసంచా నివాస గృహంలో దాచిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


# సంపాదకీయం

## ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మనవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# ప్రపంచ స్థాయి విద్యాభ్యాస ప్రమాణాలతో "న్యూ హిల్ ఇంటిగ్రల్ స్కూల్"

## నేడు కుషాయిగూడలో ప్రారంభం




**కుషాయిగూడ,అక్టోబర్ 16, (తెలంగాణ దిశ):** ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలతో ఆధునిక విద్యను అందించాలనే లక్ష్యంతో న్యూ హిల్ ఇంటిగ్రల్ స్కూల్ (ఎన్ హెచ్ఐఎస్) శుక్రవారం కుషాయిగూడ సాయినగర్‌లో ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఆధునిక సదుపాయాలు, నూతన బోధనా పద్ధతులు, సాంకేతికత ఆధారిత అభ్యాస వాతావరణం ఈ పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తున్నాయి."ఎన్ హెచ్ఐఎస్ లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అకడమిక్ అభ్యాసంతో పాటు క్రీడలు, సృజనాత్మక కళలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అదే విధంగా స్మార్ట్ క్లాస్‌రూమ్స్, డిజిటల్ ల్యాబ్స్, విశాలమైన లైబ్రరీ, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్స్, సురక్షిత ప్లే గ్రౌండ్ వంటి సదుపాయాలు విద్యార్థుల శ్రేయస్సు కోసం సిద్ధం చేశారు. దేశ భవిష్యత్తు సృజనాత్మకత, నైపుణ్యం, విలువలతో కూడిన విద్యను న్యూహిల్ ఇంటిగ్రల్ స్కూల్ విద్యార్థులకు అందించనుంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అకడమిక్‌తో పాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్, స్మార్ట్ ల్యాబ్స్, లైబ్రరీ, ప్లే గ్రౌండ్ వంటి సౌకర్యాలతో పిల్లలలో పరిశోధనా, ఆవిష్కరణా దృక్పథాన్ని పెంపొందిస్తామన్నారు. న్యూ హిల్ ఇంటిగ్రల్ స్కూల్ (ఎన్ హెచ్ఐఎస్) ప్రారంభం ద్వారా కుషాయిగూడ ప్రాంతంలోనాణ్యమైన విద్యకు కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆధునిక సదుపాయాలు,సాంకేతికత ఆధారిత బోధనా విధానాలు పిల్లల మేధో వికాసానికి దోహదపడతాయి. న్యూ హిల్ ఇంటిగ్రల్ స్కూల్ "లర్న్ లీడ్ అండ్ షైన్" అనే నినాదంతో విద్యార్థుల్లో విలువలు, నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించే దిశగా నడుస్తోందన్నారు. పిల్లల మానసిక, శారీరక అంశాలను అభివృద్ధి చేయడానికి సమగ్ర విద్యా విధానాన్ని కలిగి ఉంటుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి నవంబర్ లోహొనర్సరీ నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్లు స్వీకరించనున్నట్లు స్కూల్ ప్రతినిధులు తెలిపారు. వివరాలకు ఫోన్ నంబర్లు:హొ80199 30303, 80199 32323 లలో సంప్రదించవచ్చు.

# వృద్ధాశ్రమాలు, ఆటిజం సెంటర్లు నిబంధనలు పాటించాలి


**- జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16, (తెలంగాణ దిశ) :** జిల్లాలోని వృద్ధాశ్రమాలు, ఆటిజం సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలోని వృద్ధాశ్రమాలు ఆటిజం సెంటర్ల నిర్వహకులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాధిక గుప్తా మాట్లాడుతూ ఆయా సెంటర్ల నిర్వాహకులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విశాలమైన గదులు, వైద్య సదుపాయాలు, మహిళా సిబ్బంది, నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీని వదలని అధికార కూటమి



విశాఖపట్టణం, : ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తోంది కూటమి. వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవమానాలు, శాంతిభద్రతల విఘాతం వంటి వాటిపై శాసనసభలో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో అప్పటి ఘోరాలను వివరిస్తూ ఎమ్మెల్యేలు వైసిపి పై విరుచుకుపడుతున్నారు. అప్పట్లో సినీ ప్రముఖులకు జరిగిన అవమానం గురించి బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కామెంట్స్ చేశారు. దీంతో నందమూరి బాలకృష్ణ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. అప్పట్లో జరిగిన పరిణామాల గురించి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే అది వివాదంగా మారింది. అయితే శాంతి భద్రతలపై జరిగిన చర్చలో మాత్రం సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన మనసులో ఉన్న ఆవేదనను వ్యక్తపరిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు, చర్యలతో ఒక మంచి మిత్రుడు ని కోల్పోయాను అంటూ శాసనసభ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో నలంద కిషోర్ అనే వ్యక్తిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కోవిడ్ కాలంలో ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్చార్జి తో పాటు విశాఖ మంత్రిని ఉద్దేశించి సోషల్ మీడియాలో ఒక పోస్టు వచ్చింది. దానిని స్నేహితులకు షేర్ చేసిన పాపానికి నలంద కిషోర్ ను అప్పట్లో పోలీసులు అరెస్టు చేశారు. స్థానికంగా విచారణ చేపట్టేందుకు అవకాశం ఉన్నా.. ఆయనను రోడ్డు మార్గంలో.. కోవిడ్ నిబంధనలకు వ్యతిరేకంగా.. కర్నూలు తీసుకెళ్లి విచారించారు. తరువాత బెయిల్ పై విడుదల చేశారు. అయితే ఈ అక్రమ అరెస్టుతో నలందా కిషోర్ కృంగిపోయారు. తరువాత ఆయనకు కరోనా సోకింది. చికిత్స పొందుతూ గుండెపోటు వచ్చి మృతి చెందారు. కేవలం వైసీపీ పెద్దల ఆదేశాలతోనే పోలీసులు అప్పట్లో అలా వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయినలంద కిషోర్ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు సన్నిహితుడు. అప్పటి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టును షేర్ చేసిన పాపానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేసుకుంది. విశాఖకు చెందిన ప్రముఖ వ్యక్తి కావడం, గంటా శ్రీనివాసరావుకు సన్నిహితుడు కావడంతో అప్పట్లో ఈ చర్యలకు దిగారు. నిన్న శాసనసభలో శాంతిభద్రతలపై చర్చించే క్రమంలో.. తన సన్నిహితుడు నలందా కిషోర్ ను గుర్తు చేసుకుంటూ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు భావోద్వేగంతో మాట్లాడారు. ప్రస్తుతం ఇదే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# శామీర్ పేట్ లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం ప్రారంభం





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 16, (తెలంగాణ దిశ) :** శామీర్ పేట్ లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాన్ని గురువారం తెలంగాణ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ కమీషనర్, ఇన్స్ స్పెక్టర్ ఆఫ్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంత్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ జాయింట్ ఐటి మధుసూదన్ రెడ్డి, కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట తహసీల్దారు యాదగిరి రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ అధికారి అశోక్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

# వంటింట్లో నూనెల మంట



న్యూఢిల్లీ,: జీఎస్టీ తగ్గి ధరలు దిగివస్తాయనుకుంటున్న వేళ వంటనూనెలు మంటపుట్టిస్తున్నాయి. దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలుభారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 172 రూపాయలకు చేరింది. జీఎసటీ రేట్లు తగ్గించిన సమయంలో దిగిరావాల్సిన నూనెలు మండుతున్నాయి. ఈ మధ్య కాలంలో 142 వరకు ఉన్న సన్‌ఫ్లవర్ ధర ఏకంగా 30 రూపాయలు పెరిగింది. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామా యిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు రూ.230 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి. దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్నిపెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడింది.

## తక్కువ ధరలకే కూరగాయలు


**విజయవాడ, తెలంగాణ దిశ:** ఏపీ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ప్రజలతో పాటు రైతులకు ప్రయోజనం కలిగించేలా ఒక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. ఈ రైతు బజార్ల ద్వారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతోపాటు ప్రజలకు తక్కువ ధరలు కూరగాయలు దొరికేలాచూడాలని భావిస్తోంది. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నసమయంలోనే రైతుబజార్లను ప్రారంభించారు. ఇవి విజయ వంతంగా నడిచాయి కూడా. మధ్యలో ప్రభుత్వాలు పట్టించుకోక పోవడంతోవాటి నిర్వహణ కష్టంగా మారింది. ఇప్పుడు కూటమిప్రభుత్వం మళ్లీ రైతు బజార్లపై దృష్టి పెట్టింది.సాధారణంగా నగరాలు, పెద్ద పట్టణాల్లోనే అప్పట్లో రైతు బజార్లను ఏర్పాటు చేశారు. ప్రతి నగరంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ విజయవంతం అయింది.

## నరక ప్రాయం... ఈ రహదారి...

**రంగారెడ్డి,తెలంగాణ దిశ:** మేడ్చల్ జిల్లా పరిధిలో 44వ నెంబర్ జాతీయ రహదారి నరకప్రాయంగా తయారైంది. ఒకవైపు ఫ్లైఓవర్ పనులు, మరోవైపు భారీ వర్షాలతో గుంతల మయంగా మారడంతో ఈ రోడ్డు మీద ప్రాణాలు అరచేతుల పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. 44వ నెంబ రు జాతీయ రహదారి జిల్లా పరిధిలో సుచిత్ర సర్కిల్ నుంచి కాళ్లకల్ వరకు ఉంది. జిల్లా పరిధిలో మొత్తం ప్రమాదకరంగా ఉంది. రద్దీ ఎక్కువగా ఉంటున్నం దున పలు ప్రాంతాల్లో ఫ్లైఓవర్ లు నిర్మిస్తున్నారు.మరికొన్ని చోట్ల రోడ్డు వెడల్పు చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయి. ఈ రోడ్డు మీద ఇప్పటివరకు 40 మందికి పైగా మృత్యువాత పడ్డారు. వాస్తవానికి ఫ్లైఓవర్ పనులు రోడ్డు వెడల్పు చేసిన తర్వాత ప్రారంభించాలి. కానీ చాలా చోట్ల రోడ్డు వెడల్పు చేయకుండానే ఫ్లైఓవర్ పనులు ప్రారంభించడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. అంతేగాక ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నప్పటికీ వాహనాలు వెళ్లడానికి రోడ్డు మరమ్మ తులు చేపట్టాలి. కొంపల్లి నుంచి సుచిత్ర మధ్యలో సర్వీస్ రోడ్డు వేసి రోడ్డు మధ్యలో ఫ్లై ఓవర్ పిల్లర్లు వేస్తున్నారు. మేడ్చల్ మాత్రం ఇరుకు రోడ్డు మధ్యలోనే ఫ్లైఓవర్ పిల్లర్లు నిర్మిస్తున్నా రు. మేడ్చల్ లో జాతీయ రహదారి మరీ దారుణంగా తయారయింది. పట్టణ మధ్య నుంచి ఇరుకు రోడ్డు ఉండడం, పనులు జరుగుతుండ డంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



# తాజ్‌మహల్‌పైనే పర్యాటకుల ప్రేమ



దేశంలో అత్యధికులు సందర్శించిన పర్యాటక ప్రాంతంగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్‌మహల్ నిలిచింది. 2024-25 ఆర్థిక సం వత్సరంలోఆ కట్టడాన్ని ఎక్కువ మంది దేశ,విదేశీ పర్యాట కులు సం దర్శించారు. పర్యాటకశాఖ వెల్లడించింది. దేశంలోని అన్ని పు రాతన కట్టడాల కంటే తాజ్‌మహల్ టికెట్లే అధికంగా అమ్ముడు పోయా యని, 62.6 లక్షల మంది స్వదేశీయు లు, 6.45 లక్షల మంది విదేశీ యులు తాజ్‌మహల్‌ను సందర్శించారని తెలిపింది. తర్వాతి స్థానంలో ఒడిశాలోని కోణార్క్ సూర్య దేవాలయం (35.7 లక్షల మంది స్వదేశీ యులు), కుతుబ్ మినార్ (32 లక్షల మంది స్వదేశీయులు) ఉన్నాయి. 2024లో భారతీయులు అత్యధికం గా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు వెళ్లారు. ఆ తర్వాతి స్థానాల్లో సౌదీ అరేబియా, అమెరికా, థాయ్‌లాండ్, సింగపూ ర్, బ్రిటన్, ఖతార్, కెనడా, కువైట్, ఒమన్ ఉన్నాయి.

# అశ్రద్ధ వద్దు..అప్రమత్తతే అస్త్రం

ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా తనిఖీలు, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించటం, గుండె దడ వంటి లక్షణాల గురించి తెలుసుకోవడం వల్ల ప్రధాన గుండె సంబంధిత సంఘటనలను నివారించొచ్చు. ఎవరైనా అసాధారణ గుండె లక్షణాలను ఎదుర్కొంటుంటే వైద్య నిపుణులను సంప్రదించటం ఉత్తమం. మానవుడి శరీరంలో అతి ముఖ్యమైన అవయవమైన హృదయం (గుండె) శరీరానికంతటికీ రక్తాన్ని సరఫరా చేయటంతోపాటుగా అనేక రకాల విధులను నిర్వర్తిస్తుంది. గుండె ఒత్తిడికి గురి కాకుండా చూసుకోవాలి. సరైన ఆహారపు అలవాట్లు, మెరుగైన జీవనశైలి, ప్రశాంతమైన వాతావరణంలో ఉండగలిగితే గుండె సంబంధిత వ్యాధులు దరి చేరబోవు. ప్రతి ఒక్కరిలోనూ తమ గుండె బలహీనపడిందని తెలియగానే భయం, బాధ, ఆందోళన వంటివి కలుగుతాయి. ముందు భయపడకుండా తమకు వచ్చిన వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి. గుండె దడ సాధారణంగా స్వల్పకాలికంగా ఉ న్నప్పటికీ, వాటిని తరచుగా అనుభవించడం ఆందోళన కల్గిస్తుంది. గుండె దడ సాధారణంగా ప్రమాదకరం కాదు. కానీ, విస్మరించకూడ దు, ముఖ్యంగా ఇబ్బందికరమైన లక్షణాలు ఉన్నప్పుడు. వాటి కారణాలను అర్థం చేసుకోవడం, అవి ఎప్పుడు ప్రమాదకరంగా మారుతాయో గుర్తించడం, ఎప్పుడు సహాయం తీసుకోవాలో తెలుసుకోవడం మంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకం. ఇసిజి, రక్తపరీక్షలు, హార్ట్‌స్కానింగ్, సిటి యాంజియో వంటి పరీక్షలు చేయించుకుంటే వ్యాధి గురించి తెలుసుకోవచ్చు. తరచూ బిపి, షుగర్, కొలెస్ట్రాల్ వంటివి కూడా చేయించుకోవాలి. గుండెపోటు..సాధారణంగా 18 ఏళ్లు పైబడిన పురుషులు, మహిళలు గుండె జబ్బులకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉ ంది. ఇలాంటి సమస్యలే కుటుంబంలో ఉంటే మిగతా వారికి కూడా వచ్చే అవకాశం ఉంటుంది. చాలా సందర్భాల్లో గుండెపోటు ఉదయం 4 నుంచి 7 గంటల మధ్య వస్తుంది. వేసవి కంటే శీతాకాలంలోనే ఈ కేసులు ఎక్కువగా ఉంటాయి. చలితో గుండె ధమనులు కుంచించుకుపోవటం కూడా ఒక కారణం. బీపీ పెరిగినా గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదాన్ని గమనించటం ద్వారా కొన్ని వైద్యపరమైన పద్ధతులను అనుసరించటం ద్వారా నివారించొచ్చు.

ఇవి పాటించడం మేలు: గుండె సమస్యలున్నవారు ఈ మరింత జాగ్రత్తగా ఉండాలి. తాజా పండ్లు, కూరగాయలు, విత్తనాలు, కాయలు, చిక్కుళ్లు, పప్పుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. మద్యపానానికి దూరంగా ఉండాలి. అది చర్మంలోని రక్త నాళాలకు విస్తరించి, శరీరంలోని ముఖ్యమైన అవయవాల నుంచి వేడిని తీసుకుంటుంది. ధూమపానం గుండె వైపు ఆక్సిజన్ ప్రవాహాన్ని తగ్గిస్తుంది. హదయ స్పందన రేటు, రక్తపోటును పెంచుతుంది. ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పడిపోవడం వల్ల రక్త నాళాలు సంకోచిస్తాయి. గుండెపై అదనపు ఒత్తిడి పెరిగి ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంది. కాబట్టి తగిన ఉష్ణోగ్రత ఉన్న గదుల్లో ఎక్కువ గడపాలి. శరీర ఉష్ణోగ్రత 95 డిగ్రీల కంటే తక్కువగా ఉంటే, గుండె కండరాలకు హాని కలిగించే అల్పోష్ణస్థితికి గురవుతారు. చల్లని వాతావరణంలో ఎక్కువ సమయాన్ని గడిపేవారు, రక్తపోటు, డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్ సమస్యలున్న వారు, ధూమపానం, పొగాకు తీసుకునే వారికి ఈ స్థితి ఇబ్బందికరం. జాగ్రత్తలు పాటిస్తే 85 శాతం మరణాలను ఆపొచ్చు: నేటి డిజిటల్ ప్రపంచంలో మనిషి జీవన శైలి మారిపోయింది. శారీరక శ్రమ లేకపోవటం, వృత్తి, ఉద్యోగాల్లో ఒత్తిడులు వంటి సమస్యలతో సతమతమవు తున్నారు. ఫలితంగా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ హృదయ సంబంధిత వ్యాధుల బారిన పడుతుండటం ఆందోళన కల్గించే విషయం. ఈ వ్యాధితో ప్రపంచవ్యాప్తంగా ఏటా రెండు కోట్ల మంది మృత్యువాత పడుతున్నారు

# అప్పుల్లో ముంచెత్తుతున్న యాప్‌లు..!

ఫోన్ పే, గూగుల్ పే లాంటి ఎన్నో యూపీఐ యాప్స్ మనల్ని ఒకవైపు ఆపద్బాంధవుల్లా కాపాడుతూ మరోవైపు, మనల్ని అప్పుల్లో కూడా ముంచేస్తున్నాయి. వీటన్నింటిని ఉచితం అంటూనే మనకు అలవాటు చేసి యూపీఐ యాప్స్ కంపెనీలు సైతం తమ చార్జీల్లో మార్పులు చేశాయి.

**ప్రపంచీకరణకు ఇదే కావాలి!..** మనం నోట్లతో ట్రాన్సాక్షన్ చేసినంత కాలం మన డబ్బులు ఎలా ఖర్చవుతున్నాయో తెలిసేది. నేడు స్కానర్ కోడ్‌ని స్కాన్ చేయడం, పే చేయడం సెకండ్లలో జరిగిపోతోంది. దీనివల్ల చాలాసార్లు అనవసరమైన ఖర్చులు పెడుతున్నట్టు ఇటీవల వచ్చిన చాలా పరిశోధనలూ, సర్వేలూ తెలియ జేస్తున్నాయి. కరెన్సీ నుండి డిజిటల్ ఎకానమీకి రూపాంతరం చెందడం మారుతున్న కాలానికి సంకేతం. ప్రపంచీకరణకు కూడా ఇదే కావాలి. కానీ, ఆ టెక్నాలజీని అర్థం చేసుకోకుండా ఉపయోగించేటప్పుడు సమస్యలు ఉంటాయి.

**అప్పుల్లో ముంచెత్తుతున్న యాప్‌లు..**

స్మార్ట్ ఫోన్లో యూపీఐ యాప్‌లు నేటి యువతరాన్ని అప్పుల్లోకి ముంచేస్తున్నట్టు చాలామంది ఆర్థిక నిపుణులు అంటున్నారు. గోరుచుట్టు మీద రోకటి పోటులా క్రెడిట్ కార్డుల మాయాజాలం పక్కనే ఉంది. క్రెడిట్ కార్డుల కంపెనీలు అందించే డబ్బు మనం శ్రమించి సంపాదించిన డబ్బు కాదు. కానీ, క్రెడిట్ కార్డు కంపెనీలు వారి ఆల్గోరిథమ్స్ ఎలా తీర్చిదిద్దుతారంటే ప్రతి ఒక్కరూ వారి మాయలో పడాల్సిందే. బిల్లు రాగానే మినిమం అమౌంట్ ఫలానా అమౌంట్ కట్టేస్తే చాలు అని ఒక డేట్ ఇస్తారు. అక్కడే అసలు మాయాజాలం ఆరంభమవుతుంది. మనం ముప్పై వేల రూపాయలు క్రెడిట్ కార్డులలో ఖర్చు పెట్టి ఏదైనా వస్తువు కొని ఉంటే మూడు వేలు కడితే చాలు అని మినిమం అమౌంట్ డ్యూలో చూపించి క్రెడిట్ కార్డు కంపెనీలు మనతో ఆడుకుంటాయి. మిగిలిన అప్పు మీద విపరీతమైన వడ్డీ వేసి, రకరకాల చార్జీలు వేసి కన్స్యూమర్ నడ్డి విరుస్తారు. కొనుగోలుదారుడు ఆ అప్పు ఉ ండగానే మరలా మరో నెల మరి కొంచెం వాడతాడు.

**దబ్బు లేదా.. అప్పు ఇప్పిస్తాం..**

కన్స్యూమర్ గూడ్స్ భారతదేశంలోకి ప్రపంచీకరణ తర్వాత అత్యధిక సంఖ్యలో వచ్చి పడ్డాయి. వీటి సేల్స్ పెంచడానికి భారతీయుడి దగ్గర అంతంత డబ్బు లేదని వారికి తెలుసు.. అందుకే,


పక్కనే క్రెడిట్ కార్డు కంపెనీలు వీరితో చెలిమి చేసుకొని ఈజీగా మనకి అప్పులు ఇస్తున్నట్టు భ్రమ కల్గించి మనల్ని అప్పుల్లో ముంచే ఒక పథకం ఎప్పుడో ఆరంభమైంది. ఫలితంగా, కన్స్యూమర్ గూడ్స్ అమ్మే కంపెనీలు మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. టీవీ ఉండగానే ఎక్స్‌చేంజ్‌లో మరో టీవీ, మొబైల్ బాగా పనిచేస్తుండగానే మరో మొబైల్ కొనేలా ప్రలోభ పెడుతున్నాయి. దీనివల్ల క్రెడిట్ కార్డు కంపెనీలు ముప్ఫై, నలభై శాతం వడ్డీలు కూడా గుంజుకుంటున్నాయి.

కాబూలీవాలా అప్పుల మాయాజాలం.. మరోవైపు, యాప్‌లలో ప్రవేశించిన కన్స్యూమర్ ఫలానా క్రెడిట్ కార్డ్ కంపెనీ నో కాస్ట్ ఈఎంఐ ఇస్తుందని ప్రలోభ పెట్ట డం ద్వారా ఆ కార్డు ఉపయోగిస్తారు. పేరుకే నో కాస్ట్ ఈఎంఐ. కానీ ప్రాసెసింగ్ ఫీ, ఇంట్రెస్ట్ అన్నీ కూడా వారు దంచేస్తారు. సమయానికి చెల్లించకపోతే, విపరీతమైన పెనాల్టీలు కూడా గుంజుతారు. ఇలా భారతదేశంలోని మధ్య తరగతి రెండేసి, మూడేసి క్రెడిట్ కార్డులు ఉంచుకొని ఒక క్రెడిట్ కార్డు బిల్లు మరో క్రెడిట్ కార్డు సాయంతో తీర్చడం, ఇలా మూడేసి క్రెడిట్ కార్డు ట్రాప్‌లలో పడి ఎవరి అప్పు కూడా తీర్చలేని కాబూలీవాలా అప్పుల మాయాజాలంలో ఇరుక్కుంది.

**సేవింగ్స్ కాదు.. ఖర్చుల ఎకానమీ..**

టెక్నాలజీలో వచ్చిన అభివృద్ధి ముఖ్యంగా కార్పొరేట్ వర్గానికీ, ఆన్లైన్ వర్గానికీ, పనికొచ్చింది. గతంలో 2016లో నోట్ల రద్దు కూడా వీటికి ఒక ఎంట్రీ గేట్ అందించి దారిని సుగమం చేసింది. యాప్‌ల పరిశ్రమ, క్రెడిట్ కార్డు పరిశ్రమ,యూపీఐ అన్నీ కూడా మన జీవితాలను సుఖవంతంగా మార్చేస్తున్న ట్టు భ్రమ కలిగిస్తూ, మధ్యతరగతినీ, యువతరాన్నీ అప్పుల్లో ముంచేసే దిశలో పయనిస్తున్నాయి. గతంలోని సేవింగ్స్ ఎకానమీ నేడు ఖర్చుల ఎకానమీగా మారిపోయింది. దీనికి తోడు పది నిమిషాల్లో సరుకులు అం దించే డెలివరీ యాప్స్ యువతరాన్ని బద్ధకస్తులుగా మార్చాయి.

# ఆరోగ్య కేరళ దేశానికే ఆదర్శం..



దేశం అభివృద్ధి మార్గంలో నడుస్తోంది అనడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఆ దేశంలో ప్రతి బిడ్డా జీవించే హక్కుని కాపాడడం. దేశంలో పుట్టిన ప్రతి చిన్నారి ఎదుగుదల పట్ల ప్రభుత్వాలు చూపే శ్రద్ధకి అది కొలమానం. తల్లీబిడ్డా సంరక్షణ కోసం పాలకులు తలపెట్టిన చర్యలు అందులో కీలకం. అయితే ఇది సాధించేందుకు 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశం నేటికీ ఆపసోపాలు పడుతోంది. కానీ ప్రజల అక్షరాస్యత, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపే కేరళ రాష్ట్రం ఆ మైలురాయిని సునాయాసంగా అధిగమించింది. అక్కడ ఏలుబడిలో ఉన్న వామపక్ష ప్రభుత్వం దశాబ్దాల తరబడి అవలంబించిన ప్రజారోగ్య విధానాలు ఆ లక్ష్యం సాధించేలా చేశాయి. ఈ విజయం ఏ స్థాయిదంటే, అమెరికా వంటి దేశాల శిశుమరణాల రేటుని అధిగమించేంతగా.. ఒక రాష్ట్రం తన దేశ సగటుని మించిపోయేం తలా చేసిన ఆ కృషి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

కేరళ రాష్ట్రం శిశు మరణాల రేటు (ఐఎంఆర్)ని ప్రతి వెయ్యి ప్రసవాలకి, 5కి తగ్గించింది. ఇది అమెరికా(5.6) కంటే తక్కువ. మన దేశ సగటు (25) కంటే ఐదు రెట్లు తక్కువని 2023 సాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్(ఎస్ఆర్ఎస్) గణాంకాల నివేదిక తెలిపింది. ఈ రాష్ట్రంలో నవజాత శిశు మరణాల రేటు కూడా 4 కంటే తగ్గింది. దేశ సగటు(18) కంటే ఇది చాలా మెరుగ్గా వుందని నివేదిక పేర్కొంది. అభివృద్ధి చెందిన దేశాల స్థాయిలో కేరళ ఈ విజయం సాధించినట్లు భారత రిజిస్ట్రార్ జనరల్ విడుదల చేసిన నివేదిక కొనియాడింది. సర్వే ప్రకారం భారత శిశు మరణాల రేటు 2013లో 40 ఉంది.2023లో 25కి తగ్గింది. తల్లీపిల్లల ఆరోగ్యం విషయం అంచ నా వేసేందుకు ఈ సూచిక ఎంతో కీలకమైంది. కేరళలో 2021లో ఈ రేటు 6 ఉంటే, 2023 వచ్చేసరికి 5కి తగ్గింది. 'ఇది రాష్ట్ర ఆరోగ్యవి భాగం చేసిన విశిష్ఠ కృషి వల్లే సాధ్యమైందని కేరళ ఆరోగ్యశాఖా మంత్రి వీణా జార్జ్ అంటున్నారు. ఇంకా ఆమె ఏం చెప్పారంటే.. '2010లో ఐఎంఆర్ సూచిక వద్ద కేరళ 12 దగ్గర నిలబడింది. అప్పటి నుండీ కేరళ ప్రభుత్వం ఆరోగ్యశాఖలో శిశు మరణాల గణాంకాలు, క్లినికల్ ప్రోటోకాల్స్, గర్భిణీ-నవజాత శిశు సంరక్షణ సేవలని విస్తరించింది. దీంతో క్రమంగా మరణాల రేటు తగ్గుతూ వచ్చింది. ఆస్పత్రులని జాతీయ ప్రమాణాలకు తగినట్లు అప్‌గ్రేడ్ చేశాం. ప్రసవం జరిగే ఆస్పత్రులన్నింటిలోనూ ప్రమాణాలు మెరుగుపర్చేలా చర్యలు తీసుకున్నాం. రాష్ట్రంలో 16 ఆస్పత్రులు నేషనల్ టార్గెట్ క్వాలిటీ సర్టిఫికెట్లు పొందాయి. ఆరు హాస్పటళ్లు నేషనల్ ముస్కాన్ గుర్తింపుని దక్కించుకున్నాయి. మాతాశిశువుల ఆరోగ్య సంరక్షణ కోసం అనుకూల ఆస్పత్రి పథకాన్ని దేశంలో తొలిసారి కేరళ రాష్ట్రమే అమలుచేసింద'ని వీణా చెప్పారు.

కిశోర నోడల్ అధికారి డాక్టర్ అమర్ ఫెట్టల్ ఈ విషయంపై మా ట్లాడుతూ 'ఈ పురోగతి సాధించడానికి కిందిస్థాయి ఉద్యోగి నుండి ఎంతో శ్రమించారు. ఈ విజయంలో మహిళల అక్షరాస్యత ముఖ్యపాత్ర పోషిస్తుంది. సరైన టీకాలు, తల్లిపాలు, గర్భ సంరక్షణ, గర్భిణీ సంరక్షణ ఇవన్నీ సజావుగా నిర్వహించాలంటే ప్రతి అమ్మ విద్యావంతురాలై ఉండాలి. ఆ దిశగా ప్రతి అమ్మకి అవగాహన కల్పించేలా ఫీల్డ్ సిబ్బంది, ఆశా వర్కర్లు, కిందిస్థాయి కార్మికులు మహిళల్లో అక్షరాస్యత పెంచేలా కృషిచేశారు. ఆ తరువాతే శిశు సంరక్షణపై దృష్టి పెట్టారు' అని అమర్ చెప్పారు. ఇంకా ఆయన దీని గురించి మరింత వివరిం చారు.'శిశు సంరక్షణను మూడు దశలు గావిభజించాలి. మొదటి 28 రోజులు అత్యంత కీలక దశ. దీనిని క్రిటికల్ కేర్ అంటాం. ఆ తరువాత బిడ్డకి ఏడాది వయసు వచ్చేవరకు రెండో దశ. ఇక ఐదేళ్ల వరకు సంరక్షించడం మూడో దశ. మాప్రయత్నాలు మొదటి దశలోనే అద్భుత విజయాలు సాధిం చాయి. ప్రాథమిక దశలో బిడ్డల ఆరోగ్యాన్ని కీలకంగా సంరక్షిస్తే మరణాల రేటుని గణనీయంగా తగ్గించవచ్చు. అలాగే జన్యుపరమైన గుండె వ్యాధుల వంటి సమస్యలకి తక్షణమే పరిష్కారం చూపాం.

ప్రతి ప్రసూతి ఆస్పత్రిలో న్యూ బోర్న్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ అమలు చేశాం. దీని ద్వారా జన్యు లోపాలను ముందుగానే గుర్తించగలు గుతున్నాం. చికిత్స అందిస్తున్నాం. దీని కోసం 'హృదయం ప్రాజెక్టు (2017 ఆగష్టు నుండి) సమర్థవంతంగా అమలవుతోంది. ఈ పథకం ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించుకున్న చిన్నారుల సంఖ్య ఇప్పటివరకు 8,450కి చేరింది. దీంతో గుండె సంబంధిత మరణాలను 41 శాతానికి తగ్గించాం. అలాగే 'మాతృ యానం' పథకం ద్వారా ప్రసవానంతర తల్లి-శిశువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. ఉచిత రవాణా దగ్గర నుండి, గిరిజన-తీర ప్రాంతాల్లో నవజాత శిశువుల కోసం ఐసీయులు, అరుదైన జన్యు వ్యాధుల చికిత్స కోసం ప్రభుత్వ నిధులు అమలు చేస్తున్నాం. అలాగే ప్రతి శిశువు జీవితంలో తొలి 1000 రోజుల్లో పోషణ, మానసిక, ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింద'ని డాక్టర్ అమర్ చెప్పారు. పల్లెలు, పట్టణాలు తేడాలేకుండా మరణాల రేటు తగ్గించేందుకు కేరళ కృషి చేస్తోంది. గిరిజన, తీర ప్రాంతాల్లో కూడా నవజాత శిశువుల కోసం అక్కడ ఐసీయులు ఏర్పాటు చేశారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో నమోదైన ఈ గణాంకాలను ఒకసారి పరిశీలిద్దాం. ఉత్తరప్రదేశ్ (37), దక్షిణ భారత రాష్ట్రాలైన తమిళనా డు(12), కర్నాటక(14), తెలంగాణ(18), ఆంధ్రప్రదేశ్(19)గా నమోదైంది. అలాగే గ్రామీణ-పట్టణ ప్రాంతాల తేడాలు లేకుండా సమాన స్థాయి ఐఎంఆర్‌ని సాధించిన ఏకైక రాష్ట్రంగా కేరళ నిలిచిందని నివేదిక పేర్కొంది.

# కోనసీమ వైసీపీలో కుంపట్లు

కాకినాడ, : వైఎస్సార్‌సీపీ ప్రకటించిన రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల పదవుల జాబితాలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొంత మందికి పదవులను కేటాయించింది అధిష్టానం.. ఈ పదవుల పంపకంపై అసంతృప్తి జ్వాలలు రేకెత్తుతున్నాయన్న చర్చ జరుగుతోంది.. చాలా నియోజకవర్గాల్లో పార్టీలో ఎప్పటి నుంచో జెండా మోస్తున్నవారిని పక్కన పెట్టి కేవలం నియోజకవర్గ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న వారికి అనుకూలంగా ఉన్నవారికే కట్టబెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అమలాపురం నియోజకవర్గ పరిధిలో అయితే పదవులన్నీ కేవలం మాజీమంత్రి, ప్రస్తుత అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త పినిపే విశ్వరూప్‌కు అనుకూలమైన వారికే దక్కాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని పక్కనపెట్టిన అధిష్టానం కనీసం పార్టీలో సీనియర్ల అభిప్రాయం కూడా తెలుసుకోకుండా ఏకపక్షంగా పదవులు కట్టబెడుతోందంటూ మండిపడుతున్నారు. దీనిపై ఎవ్వరూ బహిరంగంగా స్పందించకున్నా లోలోన రగిలిపోతున్నారు. సుధీర్ఘ కాలంగా పార్టీలో ఉ ంటూ పార్టీ కోసం పాటుపడిన వారు చాలా మంది ఉన్నారని, కానీ వారికి ఇప్పటికీ చేదు అనుభవమే ఎదురవుతోం దని వాపోతున్నారట.. ఇలా అయితే పార్టీ ఎలా బలపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.ఇటీవలే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో పలు హోదాల్లో 19 మందికి పదవులు ఇచ్చింది.. అయితే వీటిలో ఒకే కుటుంబంలోను, కొంత మంది నాయకులకు అనుకూలమైన వారికి పదవులు కట్టబెట్టారని ఆపార్టీలోని సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారట.. జిల్లాలో అగ్రభాగం జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గానికి ఆరు పదవులు కేటాయించింది.. అయితే ఇందులో లోపాలను ఆపార్టీ నాయకులే ఎత్తిచూపుతున్న పరిస్థితి ఉ త్పన్నమవుతుంది..ఉదాహరణకు స్టేట్ సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ, స్టేట్ బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ పదవులు ఒకే కుటుంబంలోని వారికే పదవులు కేటాయించారని, పార్టీలో పనిచేసేవారు ఎవరూ లేకనే ఒకే కుటుంబంలో రెండు పదువులు కట్టబెట్టారా అంటూ కొంతమంది వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. ఇదే నియోజకవర్గంలో ఇచ్చిన పదవుల్లో ఓ మహిళా నాయకురాలిపై కూడా విమర్శలు ఎక్కుపెడుతు న్నారు. భర్త ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కూటమి నాయకులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతుంటారని, ఆయన భార్య ఇంతకు ముందు పార్టీ కోసం ఏం కష్టపడిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తు న్నారు. ఇలా పదవులపై ఆ పార్టీలోనే అసంతృప్తి సెగలు వెళ్లగక్కుతు న్నారు.. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసేవారికి మొండిచేయిచూపడం ఇప్పడేమీ కొత్తకాదని పలువురు ఆపార్టీ నాయకులు చర్చించుకుం టున్న పరిస్థితి కనిపిస్తోంది.. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన వారికి పార్టీలో నేటికీ గుర్తింపు లభించడంలేదని సుధీర్ఘకా లంగా పార్టీలో పాటుపడుతున్నవారిని ఇంకెప్పుడు గుర్తిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.. జిల్లా అధ్యక్షుడుగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఉన్నా మాజీ మంత్రి విశ్వరూప్ కు వెన్నంటి ఉంటేనే వారికి గుర్తింపు లభిస్తుందని, లేకపోతే మిగిలిన వారి పని దిగదుడుపేనని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని సమాచారం. పార్టీలో అధికారంలో ఉ న్నప్పుడు లేనప్పుడు అన్నతేడా లేకుండా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇచ్చిన పదవులన్నీకేవలం విశ్వరూప్ కుటుంబానికి ఆమోదయోగ్యమైన వారికే ఇస్తున్నారని, అయితే పార్టీ కార్యక్రమాల విషయంలో ఏస్థాయిలో వారు పార్టీకి ఉపయోగపడుతున్నారో అన్నది ఇప్పటికైనా అధిష్టానం గుర్తెరగాలని హితవు పలుకుతున్నారట.. ఇప్పటికే పార్టీ తగిన నష్టాన్ని మూటకట్టుకోవాల్సి వచ్చిందని, రాబోయే రోజుల్లో ఇదే కొనసాగితే మరింత నష్టపోయే పరిస్థితి తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారట..

# రసవత్తరంగా జూబ్లీహిల్స్ బై పోల్స్




**హైదరాబాద్, తెలంగాణ దిశ :** తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలలో ఎమ్మెల్యే సీటు కోసం పోటీ పీక్స్ కు చేరుకుంది. తాజాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు టిక్కెట్ ఖరారు చేసింది బిఆర్ఎస్. ఇక మిగిలింది కాంగ్రెస్ , బిజెపి వంతు.ఇప్పటికే బిసి అజెండాతో ముందుకెళ్తున్నట్లు ప్రకటించిన అధికార కాంగ్రెస్ పార్టీ, బిసి అభ్యర్థినే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే బరిలో దింపేందుకు సిద్ధమైంది. ముందస్తు వ్యూహంలో భాగంగా మైనర్టీలను బుజ్జగించే మాస్టర్ ప్లాన్‌తో అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చింది. అంతకు ముందు వరకూ తనకే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ అంటూ పబ్లిక్‌గా ప్రకటనలు చేసే అజారుద్దీన్‌ను అలా కట్టడి చేయగలిగింది కాంగ్రెస్ అధిష్టానం. ఇప్పుడు మిగిలింది బిసి అభ్యర్థిని ప్రకటించడం మాత్రమే. అయితే ఇక్కడే కాంగ్రెస్ కు అస్సలు కష్టాలు మొదలయ్యాయి. జూబ్లీహిల్స్ సీటు కోసం కాంగ్రెస్‌లో ఇప్పటికే స్థానిక నేత నవీన్ యాదవ్ పోటీపడుతుంటే, తాజాగా తెరపైకి మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ నేను సైతం అంటూ పోటీలోకి దూసుకొచ్చారు. వీరిద్దరికీ తోడు గౌడ సామాజికవర్గం నుంచి మురళీ గౌడ్ పోటీపడుతున్నారు.జూబ్లీహిల్స్ నియోజవర్గంలో మొత్తం ఓటర్లు 3,92,669 మంది ఉండగా వారిలో యాదవులు, మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ ఇలా మొత్తంగా 11 బిసి ఉపకులాల ఓట్లన్నీ కలిపి 1,41,726 మంది ఓటర్లున్నారు. ఈ మొత్తం ఉపకులాల్లో అధికంగా మున్నూరు కాపుల ఓట్లు 20,803 మంది ఉండగా, ఎమ్మెల్యే సీటు కోసం ప్రధాన పోటీలో ఉన్న అభ్యర్థులు మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం ఇక్కడ ప్రధాన ట్విస్ట్ గా చెప్పవచ్చు. మున్నూరు కాపుల నుంచి దానం నాగేందర్ పేరు మొదట్లో వినిపించినప్పటికీ, పార్టీ ఫిరాయింపు చిక్కుల్లో ఉన్న దానం జూబ్లీహిల్స్ వైపు చూసే అవకాశాలు దాదాపు లేనట్టే. ఈ నియోజవర్గంలో బిసి ఓటర్లలో యాదవ సమాజిక వర్గం ఓట్లు 15వేలకుపైగా ఉంటాయి. కానీ ఇతర కులాలో జనాకార్షక నేతలు లేకపోవడంతో బిసిలో ఈసారి సీటు యాదవ సామాజిక వర్గాన్ని వరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పొలిటికల్ టాక్ నడుస్తోంది. కమ్మ, రెడ్డి, ఆంధ్రా కాపు, వెలమ ఇలా వివిధ ఓసీ ఉప కులాలతో కలిపి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓసీ ఓటర్లు మొత్తం 67,480 మంది ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన నేత, ఈయన మూడుసార్లు ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అంతకు ముందు ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన విష్ణువర్ధన్ రెడ్డి సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన వాడే కావడంతో వరుసగా నాలుగు సార్లు ఈ నియోజవర్గం నుంచి ఓసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా అధికార కాంగ్రెస్ పార్టీ బిసి అభ్యర్థిని పోటీలోకి దించడంతో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బిసిల తరువాత ఇక్కడ ముస్లిం మైనార్టీ ఓట్లు 96,546మందితో రెండో స్థానంలో ఉన్నప్పటికీ ఈసారి బరిలో ఓసీ అభ్యర్థి పేరు తెరపైకి రాకపోవడంతో మైనార్టీ ఓటర్లే అభ్యర్థుల గెలుపోటములు డిసైడ్ చేసే ఫ్యాక్టర్ గా చెప్పవచ్చు. బిజెపి సైతం తామేం తక్కువ కాదంటూ జూబ్లీహిల్స్ సీటు సొంతం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. అనేది ఓ క్లారిటీ రానప్పటికీ బిజెపి మాత్రం మా లెక్కలు మాకున్నాయంటూ దూసుకుపోతోంది. ఇలా సింపథీ వర్కవుట్ అవుతుందనే ఆశతో బిఆర్ఎస్ ఉంటే, బిసి నినాదం గెలుపు తెచ్చిపెడుతుందనే ధీమాతో కాంగ్రెస్ ఉంది. ఈ నేపథ్యంలో రెండు దశాబ్ధాల తరువాత జూబ్లీహిల్స్ నియోజవకర్గంలో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య హోరాహోరీ పోరు రసవత్తరంగా మారింది.


# మొత్తం విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రూ.2,758 కోట్లు ట్రూ డౌన్ చేయాలి : సిపిఐ(యం)



**విజయవాడ, తెలంగాణ దిశ:** విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ తుది నిర్ణయం ప్రకారం రూ.923 కోట్లు మాత్రమే కాకుండా 2024-25 కాలానికి అక్రమంగా వసూలు చేసిన మొత్తం ట్రూ అప్ ఛార్జీలు రూ.2758 కోట్లు వినియోగదారులకు వాపసు చేయాలని (ట్రూడౌన్) సిపిఐ (యం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆదివారం ఓ ప్రకటనను విడుదల చేశారు. 2024-25 కాలానికి సంబంధించి 923 కోట్ల రూపాయలు ట్రూ డౌన్ ద్వారా, ఇప్పుడు వినియోగించుకుంటున్న విద్యుత్ పై యూనిట్ కు 13 పైసలు చొప్పున సంవత్సర కాలంలో తిరిగి వినియోగదారులకు చెల్లించాలని నియంత్రణ మండలి ఆదేశాలు ఇవ్వటం సరైనదేనన్నారు. అయితే ప్రతి నెల వినియోగించుకున్న యూనిట్ పై తదుపరి నెల బిల్లులలో 40 పైసలు చొప్పున ముందుగానే 2758 కోట్ల రూపాయలు వినియోగదారుల వద్ద నుండి అక్రమంగా ఇంధన సర్దుబాటు చార్జీలు (ఎఫ్.పి.పై.సి.ఏ) పేరుతో వసూలు చేశారని ఇది అన్యాయంగా వసూలు చేసినట్లు స్పష్టమవుతుందున దాన్ని కూడా వినియోగదారులకు వాపసు ఇవ్వాలని అన్నారు. అంతేకాక ఇప్పటివరకు వసూలు చేస్తున్న 40 పైసలను వెంటనే ఆపేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నదన్నారు. ఇప్పటికే వసూలు చేసిన వేల కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీల భారాన్ని మరుగుపరిచి, రూ.923 కోట్లు తగ్గింపుతోనే సరిపెట్టడం తగదు అని చెప్పారు. విద్యుత్ అదనపు భారాలు మోపబోమని కూటమి పార్టీలు ఎన్నికలలో హామీ ఇచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ బాదుడు ఉండదని పదే పదే ప్రకటించారు%ౌ% కానీ కూటమి ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. 15 నెలల కాలంలోనే 202223, 2324 సంవత్సరాలు సంబంధించి 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీల పేరుతో భారం మోపిందని%ౌ% ఇదే కాకుండా ప్రతి నెల 40 పైసలు చొప్పున అదనంగా సర్దుబాటు చార్జీలు వసూలు చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా ఇప్పటికే వసూలు చేసిన రూ.2758 కోట్లతోపాటు ఇప్పటికీ వసూలు చేస్తున్న 15,485 కోట్ల రూపాయల భారాన్ని నిలిపివేయాలన్నారు. అదనంగా మోపిన మొత్తం భారాలను తగ్గించి కూటమి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఈ సర్దుబాటు చార్జీల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. మొత్తం సర్దుబాటు చార్జీల భారం తగ్గించే వరకు ప్రభుత్వంపై వివిధ రూపాల్లో ఒత్తిడి చేయడానికి ప్రజలు సిద్ధం కావాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# దేశవ్యాప్తంగా ఏబీవీపీ ఆధిపత్యం..

న్యూఢిల్లీ, : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) దేశవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల్లో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఘన విజయాలు సాధిస్తూ జాతీయవాద విద్యార్థి ఉద్యమంలో తన బలాన్ని చాటుకుంది. ఢిల్లీ యూనివర్సిటీ, జెఎన్‌యూ, పాట్నా యూనివర్సిటీ, హెచ్‌సీయూ వంటి ప్రముఖ విద్యా సంస్థల్లో ఏబీవీపీ గణనీయమైన సీట్లు గెలుచుకుంది. ఈ విజయాలు ఏబీవీపీ యొక్క సంస్థాగత బలం, అట్టడుగు స్థాయి నుంచి నిర్మించిన నెట్‌వర్క్, మరియు విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అయితే, ఈ విజయాల మధ్యలో ఇతర విద్యార్థి సంఘాలు బలహీనపడుతున్న ధోరణి, తక్కువ పోలింగ్ శాతం, స్థానిక గ్రూపుల ఆవిర్భావం కొన్ని ఆందోళనలను కలిగిస్తోంది.ఏబీవీపీ దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో అసాధారణ విజయాలు సాధించింది. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రధాన సీట్లను గెలుచుకోవడంతోపాటు, అధ్యక్ష అభ్యర్థికి 16,000 ఓట్ల మెజారిటీ లభించడం సంస్థ యొక్క జనాదరణను సూచిస్తోంది. జెఎన్‌యూలో 23 కౌన్సిలర్ సీట్లను కైవసం చేసుకున్న ఏబీవీపీ, పాట్నా యూనివర్సిటీలో చరిత్ర సృష్టించింది. మైత్రి మృణాళిని అనే యువతి అధ్యక్ష స్థానాన్ని గెలుచుకోవడం ద్వారా పాట్నా యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికైంది. హెచ్‌సీయూ యూనివర్సిటీలో ఏబీవీపీ క్లీన్ స్వీప్ చేయడం, ఉత్తరాఖండ్, అసోం, బెంగాల్‌లోని కొన్ని యూనివర్సిటీల్లో విజయాలు సాధించడం దీని జాతీయ స్థాయి ప్రభావాన్ని చాటుతోంది. సేవాలాల్ విద్యార్థి సంఘంతో కూటమి కట్టడం ద్వారా ఏబీవీపీ తన వ్యూహాత్మక శక్తిని మరింత పెంచుకుంది.ఏబీవీపీ యొక్క విజయాల వెనుక దాని సంస్థాగత నిర్మాణం మరియు స్వతంత్ర ఎజెండా ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. సుమారు 50 లక్షల మంది సభ్యులతో, అట్టడుగు స్థాయి నుంచి సంస్థను బలోపేతం చేస్తూ, రాజకీయ పార్టీల కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, విద్యార్థి సంబంధిత సమస్యలపై దృష్టి సారించడం ఏబీవీపీ యొక్క విజయ రహస్యం. బిహార్ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్ర లీకేజీ, నీట్-యూజీ అక్రమాలు, యూజీసీ నెట్ రద్దు, మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అవకతవకలు, ఢిల్లీ టీచర్ సెలక్షన్ వివాదాలు వంటి సమస్యలపై ఏబీవీపీ నిరంతరం పోరాడుతోంది. పరీక్షల్లో సౌకర్యాల కొరత, ఫలితాల ఆలస్యం,




అనర్హులకు ఉద్యోగాలు వంటి అంశాలపై దాని ఉద్యమాలు విద్యార్థుల మద్దతును గెలుచుకున్నాయి.ఏబీవీపీ ఆధిపత్యం ఒకవైపు ఉండగా, ఇతర విద్యార్థి సంఘాలు బలహీనపడుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోంది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ వంటి సంస్థలు విద్యార్థి సమస్యలపై పోరాటంలో వెనుకబడ్డాయి. పాట్నా యూనివర్సిటీలో ఆర్జేడీ, జేడీయూ సంబంధిత సంస్థలు, పంజాబ్‌లో స్థానిక పార్టీల విద్యార్థి సంఘాలు పోటీ ఇవ్వలేకపోయాయి. ఎన్ఎస్‌యూఐ వంటి సంస్థలు కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ అనుకూల వైఖరిని ప్రదర్శించడం వల్ల ఓటర్ల నమ్మకాన్ని కోల్పోయాయి. ప్రయాగరాజ్‌లో ఎన్ఎస్‌యూఐ ప్రభుత్వ భూముల విషయంలో ప్రభుత్వానికి అనుకూలంగా నిలవడంతో నోటాకన్నా తక్కువ ఓట్లు సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థులు, స్థానిక గ్రూపులు గెలుస్తున్నప్పటికీ, వీరిలో జాతీయ విద్యావ్యవస్థపై అవగాహన లేకపోవడం ఒక సమస్యగా కనిపిస్తోంది.విద్యార్థి సంఘ ఎన్నికల్లో తక్కువ పోలింగ్ శాతం మరో ఆందోళనకర అంశం. హెచ్‌సీయూ మినహా, ఎక్కడా 70% పోలింగ్ నమోదు కాలేదు. ఢిల్లీ యూనివర్సిటీలో 58%, పంజాబ్‌లో 55%, పాట్నా యూనివర్సిటీలో 50% కన్నా తక్కువ పోలింగ్ జరిగింది. ఈ తక్కువ ఓటింగ్ శాతం విద్యార్థులలో రాజకీయ చైతన్యం తగ్గుదలను సూచిస్తుంది, ఇది భవిష్యత్తులో విద్యార్థి ఉద్యమాల సమర్థతను ప్రభావితం చేయవచ్చు.ఏబీవీపీ దేశవ్యాప్త విజయాలు దాని సంస్థాగత బలం, విద్యార్థి సమస్యలపై నిరంతర పోరాటం, స్వతంత్ర ఎజెండాకు నిదర్శనం. అయితే, ఇతర విద్యార్థి సంఘాల బలహీనత, తక్కువ పోలింగ్ శాతం, జాతీయ అవగాహన లేని స్థానిక గ్రూపుల ఆవిర్భావం విద్యార్థి రాజకీయాల్లో సమతుల్యతను సవాలు చేస్తున్నాయి. భవిష్యత్తులో, విద్యార్థి ఉద్యమాలు ఈ సవాళ్లను అధిగమించి, విద్యా వ్యవస్థలో నీతి, పారదర్శకత, న్యాయాన్ని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషించాల్సి ఉంది.

# నరక కూపంగా సంక్షేమ హాస్టళ్లు?

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** జ్వరాల భయంతో హాస్టళ్లు వణికిపోతున్నాయి. కల్తీ ఆహారం కూడా కలవర పెడుతోంది. ఇకపోతే హాస్టళ్లలో ఉండేలా పరిస్థితులు లేవని దారుణ పరిస్థితులను కళ్లకు అద్దం పడుతున్నాయి. పదేళ్ల పాటు హాస్టళ్లను సంస్కరించామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నేతలు దీనిపై కళ్లు తెరవాలి. ఇప్పుడే హాస్ళ్లలో సమస్యలు లేవు. అయితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరవాత వీటిని సంస్కరించలేదు. వాటి మానాన వాటిని వదిలేశారు. ఆర్భాటపు ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టారు. సన్న బియ్యం సరఫరా పేరుతో కొన్ని రోజులు ఆర్భాటం చేశారు. అయితే సమస్యలన్నింటికి ..ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కారణమంటూ చేస్తున్న విమర్శలు వారి కుసంస్కారానికి నిదర్శనంగా చూడాలి. అన్ని రంగాలను విస్మరించినట్లుగానే వసతి గృహాలను కూడా పదేళ్లుగా పక్కన పెట్టేశారు. హాస్టళ్లలో వసతులు, పరిస్థితులు బాగులేక విద్యార్థులు ఇంటిబాట పడుతున్నారు. ఇటీవలకాలంలో హాస్టళ్లలో విద్యార్థులు మృతి చెందడం అధికారులు, ప్రజాప్రతినిధులను కలవరానికి గురిచేస్తోంది. సీజనల్ వ్యాధుల ముప్పును తప్పించుకునేందుకు పలుచోట్ల వైద్యశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటు న్నప్పటికీ పూర్తిస్థాయిలో అదుపులోకి రావడంలేదు. హాస్టళ్లలో కొన్నిచోట్ల మురుగునీరు పారుతోంది. మరికొన్ని చోట్ల డంప్‌యార్డులు, పారిశుధ్య సమస్య, ఇతర ఇబ్బందులుంటున్నాయి. ఇటీవల వర్షాలతో ఒక్కసారిగా దోమలు, ఈగలు ప్రబలడంతో జ్వరాల మోత మోగుతోంది. తలనొప్పి, కడుపునొప్పి, జ్వరం, జలుబు, దగ్గు, బాడీ పెయిన్స్, అలసట తదితరసమస్యలతోనే విద్యార్థులు బాధపడుతున్నారు. గిరిజన, సాంఘిక సంక్షేమ, మైనార్టీ, ఎంజేపీ, కస్తూర్బా, ఆదర్శ, జూనియర్, డిగ్రీ కళాశాలలతోపాటు ఇతర అన్ని గురుకులాల్లో అనేక ఇబ్బందులు ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఈ విద్యాసంస్థల్లో వేలాది మంది విద్యార్థులు చదువుకుం టున్నారు. వీరిలో అనేకమంది సీజనల్‌వ్యాధులబారిన పడుతున్నా యంత్రాంగం ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. హాస్టళ్లలో సిబ్బంది విద్యార్థులకు మెనూప్రకారం భోజనం పెట్టకపోవడం శాపంగా మారుతోంది. కొన్నిచోట్ల కలుషిత ఆహారం వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. కుళ్లిపోయిన కోడిగుడ్లు, నాణ్యతలేని ఆహారం అందిస్తూ అందిన కాడికి దోచుకుంటు న్నారు. సంబంధిత ఆహార సరఫరా కాంట్రాక్టర్లు, సిబ్బంది మిలాఖత్ కావడం అధికారులు పట్టించుకోక పోవడంతో ఇష్టారాజ్యంగా తయారైంది. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలని వైద్యులు సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల వివిధ రకాల సీజన ల్ వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉందన్నారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# టీబీజేపీ ఎంపీలకు క్లాస్




**హైదరాబాద్, తెలంగాణ దిశ:** తెలంగాణలో బిజెపి నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలపై ఢిల్లీ పెద్దలు ఫోకస్ పెట్టారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో పాగా వేసేందుకు ఇప్పటి నుంచి ఢిల్లీ పెద్దలు రంగంలోకి దిగారనే చర్చ నడుస్తోందట. పార్టీలో పంచాయితీలు మాని అందరూ కలిసి పని చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నేతలు తీరు మార్చుకోవాలనే ఇండికేషన్ హస్తిన నుంచి వచ్చిందన్న టాక్ స్థానికంగా నడుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్‌గా పెట్టుకున్న బీజేపీ పెద్దలు. రాజకీయాల్లో అనుకున్న లక్ష్యాలు అధిగమించాలంటే పార్టీలో అందరూ కలిసికట్టుగా సమిష్టిగా పని చేయాల్సి ఉంటుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన ఎజెండాగా భవిష్యత్తులో తెలంగాణ అధికార పగ్గాలే టార్గెట్ గా ముందుకు వెళ్ళాలనే కాషాయ పార్టీ సంకల్పానికి సొంత పార్టీలోనే ఏ ఒక్క నేత సహకరించడం లేదనే టాప్ పొలిటికల్ సర్కిల్స్ లో పాటు ఢిల్లీ పెద్దల దాకా పోయిందట. రాష్ట్రంలో అనుకున్న ఫలితాలు అందాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాగా వేయడమే కాషాయ దలం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వ్యూహాత్మకంగా పార్టీ బలోపేతానికి కార్యక్రమాలను ప్లాన్ చేస్తూ ఉంటే ఆ దిశగా ముందుకు వెళ్ళాల్సిన కొంతమంది కీలక నేతల అడుగులు పక్కదారులు పడుతున్నాయట. నాయకత్వం దిశా నిర్దేశానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారట. గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగి పార్టీ బలోపేతం చేయాల్సిన నేతలు వారి వారి నియోజక వర్గాలకే పరిమితం అవుతున్నారట. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం లాంటి అంశాలు రాష్ట్ర బిజెపిని అదోగతి పాలు చేస్తున్నాయనే చర్చ సర్వత్రా నడుస్తున్న తరుణంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఢిల్లీకి వెళ్ళడం చర్చనీయ అంశంగా మారింది. తెలంగాణ బీజేపీ ఎంపీలంతా ఢిల్లీలో మకాం వేశారు. అంతర్గత విభేదాలపై నేతల స్ట్రోక్ ఇచ్చిన బాస్‌లు. పార్టీ అగ్రనేతలు మోడీ, షా, నడ్డాలు ప్రత్యేకంగా తెలంగాణ ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారని టాక్ నడుస్తోంది. తెలంగాణ బిజెపీలో జరుగుతున్న పరిణామాలపై నేతల మధ్య ముదురుతున్న విభేదాల ముసలంపై నేతలకు గట్టిగానే స్ట్రోక్ ఇచ్చారనే చర్చ పార్టీ శ్రేణుల్లో నడుస్తోంది. రాష్ట్రంలో బీజేపీకి అధికారం అనే లక్ష్యాన్ని చేరేందుకు అవకాశాలు ఉన్నప్పటికీ నూతన అధ్యక్షుడు ఎన్నిక తర్వాత పార్టీలో పరిణామాలు పూర్తిగా గాడి తప్పిపోయాయని ఢిల్లీ పెద్దల దృష్టికి వెళ్ళిందట. గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆ పార్టీని ఒక కుదుపు కుదుపేసింది. రాజాసింగ్ రాజీనామా కీలక నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం వంటివి ఆ పార్టీ పరువును బజారు పెడుతున్నాయి. అవకాశాలను అందిపుచ్చుకోలేక పోతున్నారని అసహనం. అనేక అంశాలు అవకాశాలుగా వచ్చినప్పటికీ సొంత అజెండాలతో నడుస్తున్న రాష్ట్ర బిజెపీ నేతలు వాటిని అందుపొర్చుకోవడంలో విఫలం అవుతున్నారని ఢిల్లీ పెద్దల దృష్టికి వచ్చిందట. తాజాగా మాయల ఫకీరు ప్రాణం చిలుకలో ఉన్నట్టు కాళేశ్వరం అంశంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భవితవ్యం బిజెపీ చేతుల్లో పడినట్లయింది. కాళేశ్వరం అంశమే కాదు ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టడంలో పూర్తిగా బీజేపీ విఫలం అయ్యిందనే చర్చ ఆ పార్టీలోనే జరుగుతోంది. ఇవన్నీ నిశ్చితంగా గమనిస్తూ వస్తున్న అధిష్టానం రాష్ట్ర బీజేపీ పై ఫోకస్ చేస్తూ అసహనం వ్యక్తం చేస్తూ వస్తుంది. ఇంతకాలం రాష్ట్ర నేతల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించిన ఢిల్లీ కమలనాధులు ఈసారి రాష్ట్ర బిజెపి నేతలపై తీవ్ర అసహనంతో ఉన్నారట. ఇక నుంచి సిగ్నల్స్ క్రాస్ చేస్తామంటే ఫినాల్టీలు ఉండవు. ఏకంగా లైసెన్సే రద్దవుతాయనే సంకేతాలు తెలంగాణ బిజెపి ఎంపీలకు ఇచ్చారనే టాక్ ఇంటర్నల్ గా నడుస్తుంది. అందులో భాగంగానే ముందు రాష్ట్ర ఎంపీలపై ఫోకస్ చేశారనే టాక్ నడుస్తుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఎంపీలతో పార్టీ పరిస్థితులు అంతర్గత అంశాలపై పార్టీ పెద్దలు చర్చించారనే టాక్ వినిపిస్తుందట. తెలంగాణకు సంబంధించి దిశా నిర్దేశం చేసే అంశాలు ఏవి మాట్లాడడం లేదట. నేరుగా యాక్షన్ లోకే దిగారట. పద్ధతి మార్చుకుంటారా లేక మిమ్మల్ని మార్చమంటారా? ఇంకెన్నాళు చూడాలి మీ పంచాయతీలు అనే విధంగా ఢిల్లీ పెద్దలు హెచ్చరికలు ఇచ్చారనే గుసగుసలు బలంగా వినిపిస్తున్నాయి. మొత్తం మీద నేతల ఆధిపత్య పోరుతోనే కకావికలం అవుతున్న తెలంగాణ కమలం పార్టీపై అధిష్టాన పెద్దలు తీసుకునే నిర్ణయాలు ఏ విధంగా ఉండబోతాయనే చర్చ నడుస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక తర్వాత నేతల మధ్య రగులుకున్న మంటలు చల్లారకముందే తాజాగా కమిటీల రూపంలో మరో కుంపటి వచ్చి పడడంతో రాబోవు కాలంలో రాష్ట్ర బిజెపీ ముఖచిత్రం ఏ విధంగా ఉంటుంది? ఢిల్లీ పెద్దలు ఇచ్చిన సూచనలు డైరెక్షన్స్ ను పార్టీ నేతలు ఎలా ముందుకు తీసుకెళ్తారు అనేది చూడాలి

# పనిని వాయిదా వేయరాదు !

**తిరుమల, తెలంగాణ దిశ :** పనిని వాయిదా వేయడం సరికాదు. ఆజ్ కా కామ్ ఆజ్ కరో..కల్ కాక కామ్ ఆజ్ కరో అని పెద్దలు చెప్పారు. ఎప్పటి పని అప్పుడే చేయాలి. పని చేయడానికి కార్యాచరణ కూడ ఆముఖ్యమే. రేపటి పనిని నేడు, నేటి పనిని ఇప్పుడే చేయాలని కార్యదీక్ష కలవాళ్లు అనుకుంటారు. అలా చెయ్యడానికి పూనుకొంటారు. అప్పుడే పనులవేగం పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేయడానికి వీలవుతుంది. మన జీవితకాలంలో ఏమి సాధించామన్నదే జీవన సాఫల్య గణనలోకి వస్తుంది. అంతేతప్ప, ఎన్నాళ్లు జీవించామనేది లెక్కలోకి రాదు.సమయం విలువ తెలిసినవారు క్షణమైనా వ్యర్థం చెయ్యరు. ప్రతి క్షణాన్నీ ఎలా సద్వినియోగం చెయ్యాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. తాము ఎంచుకున్న రంగంలో మానసికంగా, భౌతికంగా నిమగ్నులై ఉంటారు. ఒక రచయిత, కవి, చిత్రకారుడు భౌతికంగా చేసే కృషి కన్నా ఎన్నో రెట్లు మానసికంగా చేసే భావనాత్మక కృషి ఉంటుంది. నిద్రలో మనసులో మథనం జరుగుతూనే ఉంటుంది. వాటిని చెదిరిపోకుండా పదిలపరచు కోగలిగితే అద్భుత సృజనలుగా ఆవిష్కృతమవుతాయి. బ్రహ్మ సృష్టికర్త అయితే కళాకారుడు, కవి సృజనకారులు. అయితే, దేనికైనా ప్రాతిపదిక పవిత్రంగా ఉండాలి. భావ ప్రసారంలో స్పష్టత ఉండాలి. అప్పుడే అది ఆశించిన ప్రయోజనాన్ని పొందుతుంది.

# ఇ.సి విన్యాసాలతో విశ్వసనీయత సాధ్యమా?




భారత ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా) విశ్వసనీయత కోల్పోతున్నదని ప్రపంచ వ్యాపితంగా మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. బీహార్‌లో 'సర్' తతంగంతో మొదలైన ఈ చర్చ ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కర్ణాటకకు సంబంధించి ముందుకు తెచ్చిన వాస్తవాలతో మరింత తీవ్ర రూపం దాల్చింది. ఇందుకు సమాధానం ఇవ్వకపోగా ఇ.సి రాహుల్ గాంధీపైన దాడి ప్రారంభించింది. గడువులు విధించి బెదిరింపులకు దిగింది. మరో వైపున బిజెపి అధినేతలు అధికార ప్రతినిధులు ఇ.సి కన్నా తీవ్రంగా దాన్ని సమర్థించే పని మొదలుపెట్టారు. ఆ విధంగా అనుమానాలకు ఆజ్యం పోస్తున్నారు. ఉదాహరణకు ఇటీవల లండన్ పర్యటన సందర్భంలో రాహుల్ ఫైనాన్షియల్ టైమ్స్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ మొదటిసారిగా దేశంలో ఎన్నికల ప్రక్రియ సందేహాస్పదమై పోయిందనీ, ప్రజల ఆమోదం లేనివారు అధికారం చేపట్టడానికి సాధనమవుతున్నదనీ విమర్శించారు. ఆ వెంటనే బిజెపి నేతలు ఇది దేశ వ్యతిరేకమైన చర్యగా ధ్వజమెత్తారు. ఓట్ చోర్, ఓట్ చోర్‌కీ చౌకీదార్, ఓటు దొంగలకు ఇ.సి రక్షణ వంటి ఆయన నినాదాలు రాజకీయ సంచలనానికి దారితీస్తుంటే అటు బిజెపి రాజకీయంగానూ ఇ.సి చట్ట భాషలోనూ ఎదుర్కోవడానికి తంటాలు పడుతున్నాయి. వాస్తవానికి ఎన్నికల సంఘం ఏం చేసినా అన్ని పార్టీలనూ కలుపుకొని, చర్చించి చేయవలసి వుంటుంది. కానీ ప్రస్తుతం అలాంటివేమీ లేకుండా కేవలం ఏకపక్షంగా ముందుకు పోతున్నది. బిజెపి తప్ప మిగిలిన అన్ని పార్టీలూ వ్యతిరేకిస్తున్నాయంటేనే అది ఎవరికి మేలు చేసే విధంగా వుందో అర్థమైపోతుంది. ఆఖరుకు ఆరెస్సెస్ కూడా మరింత బాహాటంగా ఇ.సి ని వెనకేసుకు వచ్చింది. దేశంలో జనాభా పొందిక మారిపోకుండా చూడటంలో ఇ.సి పాత్ర కీలకమైందని ప్రశంసలు కురిపించింది. కానీ ప్రతిపక్షాల పైన ఇలాంటి ఎన్ని దాడులు చేసినా ఇ.సిపై విమర్శలు ఆగకపోగా కొత్త కొత్త ఆధారాలు లభిస్తున్నాయి. కర్ణాటకలోని మహదేవ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపునకూ బిజెపి విజయానికి సంబంధం వుందని రాహుల్ వాదించారు. అలాగే అలంద్ నియోజకవర్గంలో 6018 ఓట్ల తొలగింపు కోసం కుట్రపూరితంగా దరఖాస్తులు అందాయని ఆయన సాక్ష్యాధారాలు మీడియాకు అందజేశారు. కాంగ్రెస్ అక్కడ అధికారంలో వుంది గనక తాము కోరినా ఇ.సి నుంచి సరైన సమాధానం రాలేదని కూడా వెల్లడించారు.


బాధ్యతా రాహిత్యం: దీనిపై జరగాల్సిందేమిటి? స్వతంత్ర ఎన్నికల పరిశీలకుడు యోగేంద్ర యాదవ్ చక్కగా వివరించారు. మీ యంత్రాంగం లోపభూయిష్టంగా వుంది. తప్పు పేరుతో లేని ఫోన్ నెంబర్‌తో ఒక వ్యక్తి వేల ఓట్ల తొలగింపు కోరవచ్చునని తేలింది. ఆ పని చేసిన వ్యక్తి ఎవరో, పూర్వాపరాలేమిటో తేల్చడానికి ఇ.సి ఎందుకు సహకరించడంలేదు? అని యాదవ్ ప్రశ్నించారు. ఆన్‌లైన్ ద్వారా ఏ వ్యక్తీ ఓట్ల తొలగింపు చేయలేదని ఎన్నికల సంఘం చెబుతున్న మాట ఎంతవరకూ సరైందో తేల్చడం ఎలా? ఒకవైపున మేమే ఈ విషయంలో మొదట ఫిర్యాదు చేశామని ఇ.సి అంటున్నది. ఏ తప్పూ జరక్కపోతే మీరెందుకు ఫిర్యాదు చేయాల్సి వస్తుంది? అని యాదవ్ నిలదీస్తున్నారు. మీరు ఎఫ్ఐఆర్ దాకా వెళ్లి వుంటే రాష్ట్ర సిఐడి 18 లేఖలు రాసినా ఎందుకు జవాబివ్వలేదు? ఆ వివరాలు పంచుకోవడానికి అభ్యంతరమేమిటి? అంటూ యోగేంద్ర యాదవ్ గుప్పిస్తున్న ప్రశ్నలు అర్థవంతమైనవి. తోసిపుచ్చలేనివి. ఆ దొంగ దరఖాస్తులు ఏ నెంబర్ నుంచి వచ్చాయో చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపైనే వుందన్నది నిస్సందేహం. రాహుల్ గాంధీపై రాజకీయ దాడి చేసినా, రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం పవిత్రత గురించి బిజెపి సుద్దులు చెప్పినా ఎవరూ తీవ్రంగా తీసుకోరు. ఎందుకంటే సుప్రీంకోర్టుతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలపైన రోజూ దాడి చేస్తున్నది బిజెపినే. ఈ మధ్యనే ఉపరాష్ట్రపతి విషయంలో కూడా ఏం చేశారో చూశాం.

సందేహాలతోనే 'సర్': కర్ణాటక కన్నా ముందు బీహార్‌లో 'సర్' తతంగంతో ఈ వివాదం మొదలైంది. వాస్తవానికి రాజ్యాంగంలో 'సర్' ఊసే లేదు. ఎన్నికల సంఘం నిబంధనల్లోనూ 'సర్'కు ఇంత ప్రాధాన్యత లేదు. బీహార్ 'సర్'పై సుప్రీంకోర్టు కూడా సందేహాలు సవాళ్లు లేవనెత్తింది. నెల రోజుల లోపు 11 పత్రాల్లో ఒకటి చూపిస్తేనే ఓటు హక్కు నిలబడుతుందని బెదిరించిన ఇ.సి ఆధార్ కార్డును ఎందుకు తీసుకోలేదు? ఒకటికి రెండుసార్లు అత్యున్నత న్యాయస్థానం వెంటపడిన తర్వాతనే ఆధార్ కూడా చూపించవచ్చునని అంగీకారం తెల్పింది. ఆధార్ కార్డు దేశంలో నివసిస్తున్నట్టు చెబుతుందే గానీ భారత పౌరులని చెప్పదు. అయితే ఓటు హక్కు పౌరసత్వం లింకు రాజ్యాంగంలో లేదే? ఆ పరీక్ష మరో విధంగా చేయాలి, ఈ రెంటినీ కలిపి మైనార్టీ మతాలపై ద్వేషం, ఓట్ల తొలగింపు చేయాలన్నది సంఘ పరివార్ భావన. ఇ.సి చర్య కచ్చితంగా ఆ దిశలోనే నడిచింది. సెప్టెంబరు 30న ఓటర్ల తుది జాబితా ప్రకటించాక మీరు నిబంధనలు ఉల్లంఘించినట్టు తేలితే మేము రద్దు చేయడానికి వెనకాడబోమని సుప్రీంకోర్టు హెచ్చరించింది. అందుకోసం ఆగకుండానే దేశమంతటా సర్ అమలు చేస్తామని ఇప్పుడు ఇసి ఆదేశాలు జారీ చేసింది. వచ్చే జనవరిలోగా ఎన్నికలు జరిగేవన్నీ ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలే, తమిళనాడు, కేరళ, బెంగాల్ వంటివి. తెలంగాణలోనూ 'సర్' అమలు చేస్తామంటున్నారు. ఎ.పి లో వుండటానికి ఎన్‌డిఎ వున్నా 'సర్' ఆఖరుదాకా ఆగకుండా ఇప్పుడే చేసేయాలని టిడిపి కోరింది. కానీ వారు తెలంగాణలో మొదలు పెడుతున్నట్టు కనిపిస్తుంది. మొత్తం ప్రతిపక్షాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి వుండకపోతే ఇ.సి ఇంత సులభంగా దారికి వచ్చేది కాదు. అయినా సాంకేతిక సాకులతో ఎప్పటికప్పుడు పక్కదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తూనే వుంటుందని మర్చిపోరాదు. దేశంలోని ఓటర్లలో సగం మంది ఏ పత్రం చూపించనవసరం లేదని ఇ.సి గొప్పగా ప్రకటించింది. అంటే సగం మంది చూపించాలనే కదా? 2002ను కొలబద్దగా తీసుకోవడమంటే గత ఇరవై ఏళ్లుగా ఓటేస్తున్నవారిని కూడా అనుమానితుల జాబితాలో చేర్చడమే అవుతుంది. సుప్రీం జోక్యం చేసుకోకపోతే మొదట ఇ.సి ఆదేశాల ప్రకారం ఆధార్ చెల్లుబాటయ్యేది కాదు. ఈ నిర్ణయాలన్నీ ఏ దురుద్దేశం లేనివని అనుకోగలమా? ఇప్పటికైనా అన్నీ సక్రమంగా జరిగిపోతాయని విశ్వసించడం ఎలా? సత్సంకల్పమే అయితే తేదీతో సహా 'సర్' ప్రారంభానికి సిద్ధం కమ్మని చెప్పిన ఇ.సి దేశమంతా ఇంత పెద్ద ప్రక్రియ చేసేప్పుడు ముందే అఖిలపక్షం జరిపి సలహాలు, సూచనలు తీసుకుని వుండేది కదా? పైకి ఏమీ అనలేకపోయినా అంతగా మోసే టిడిపి వంటి పార్టీ కూడా కేంద్రం ఆలోచనలనూ ఇ.సి పథకాలను పూర్తిగా బలపర్చడానికి సిద్ధంగా లేదు. పౌరసత్వంతో ముడిపెట్టరాదని స్పష్టంగా చెప్పింది. 'సర్' ముందే పూర్తి చేయాలనీ పారదర్శకంగా జరగాలని అంటున్నది. వైసిపి అధినేత జగన్ మాత్రం రాబోయే స్థానిక ఎన్నికలను కేంద్ర దళాల పర్యవేక్షణలో జరపాలని చెబుతున్నారు.

రోగమొకటి.. మందొకటి..: తమాషా ఏమంటే ఓట్ చోరీ, 'సర్' వంటి విషయాలలో విమర్శలను బేఖాతరు చేస్తున్న ఇ.సి ఎవరూ ఇప్పుడు అడగని సంస్కరణలనూ మార్పులు చేర్పులను ముందుకుతెచ్చి హడావుడి చేస్తున్నది. ఇవిఎం లలో వివి ప్యాట్‌లు వంద శాతం వినియోగించాలని, దాని సర్క్యూట్‌లో ఓటు నమోదు తర్వాత వివి ప్యాట్ రావాలని సూచన వస్తే పట్టించుకోవడం లేదు. కానీ అభ్యర్థుల బొమ్మలు రంగుల్లో పెద్ద సైజులో పెట్టడం గొప్ప మార్పుగా చెబుతున్నది. మంచిదే కావచ్చు గానీ అదేమీ కీలకం కాదు. తర్వాత రిజిస్టర్డు పార్టీల జాబితా లోంచి కొన్నిటిని రద్దు చేసింది. గుర్తులనూ అటూ ఇటూ మార్చింది. ఇక ఇప్పుడు పోస్టల్ బ్యాలట్ లెక్కింపులో ముందు వెనకలు చేసి ఇది 30వ సంస్కరణగా ప్రకటించుకుంటున్నది. ఎప్పటి నుంచో పోస్టల్ బ్యాలట్ లెక్కింపు ముందు జరుగుతుంటే దాన్ని మార్చింది ఇసినే. నిరసనల తర్వాతనే ఆచరణలో దాన్ని సవరించుకుంది. బీహార్ ఎన్నికలతో మొదలుపెట్టి ఇవిఎం ల చివరి దఫా లెక్కింపు ముందే పోస్టల్ బ్యాలట్ల లెక్కింపు పూర్తి కావాలని తాజా నిర్ణయం తీసుకుంది. అసలు వదలి కొసరు చూపించినట్టు ఓట్ల చౌర్యం, తొలగింపు, ఇవిఎంల తారుమారు వంటి ఆరోపణలపై సూటిగా చర్చలు చేయకుండా ఇలాంటి వాటితో మురిపించాలనుకుంటే చెల్లుబాటవుతుందా? చాలా సార్లు ఎన్నికల సంఘం సమాధానాలు ప్రకటనలూ కూడా రాజ్యాంగ భాషలో గాక రాజకీయ భాషలో వుండటం, చర్యలు తీసుకుంటామని బెదిరించడం విమర్శకు గురవుతున్నది.

జమిలి జపం మామూలే!: ఇవన్నీ చాలక మోడీ సర్కార్ అసలైన ఆలోచన జమిలిపైనా కసరత్తు కొనసాగిస్తూనే వుంది. కొంతమంది మాజీ న్యాయమూర్తులు కూడా ఇందుకు అనుకూలంగా మాట్లాడుతు న్నారు. తాజాగా ఈ అంశంపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఆర్థికవేత్తల అభిప్రాయం సేకరించింది. యుపిఎ హయాంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడుగా పని చేసిన మాంటెక్ సింగ్ అహ్లూవాలియా వ్యతిరేకించారు. జమిలి వల్ల ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందనే వాదనతో ఆయన ఏకీభవించలేదు. ఇప్పటివర కూ జమిలి లేకపోయినా ఆర్థికరంగం బాగానే పనిచేస్తున్నదని ఆయన న్నారు. పైగా ఒకేసారి అన్ని ఎన్నికలు జరపడం వల్ల రాష్ట్ర సమస్యలు మరుగున పడిపోయి ప్రజల అవసరాలు వెనకపట్టు పడతాయని ఆయన అభిప్రాయ పడ్డారు. మరోవైపు బిజెపికి అనుకూలమైన ఆర్థికవేత్త అరవింద్ పనగరియా జమిలిని ఆకాశానికెత్తారు. మాటిమాటికీ ఎన్నికల వల్ల జనాకర్షక పథకాల ప్రకటనలతో ఆర్థిక భారాలు పెరిగిపోతాయని వ్యాఖ్యానించారు.

## భారీ రీకాల్: 3.3 లక్షల బీఎండబ్ల్యూ కార్లు వెనక్కి!




జర్మన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ ప్రపంచవ్యాప్తంగా.. సుమారు 3,31,000 వాహనాలకు రీకాల్ ప్రకటించింది. ఇంజిన్ స్టార్టర్ మోటారులో లోపం కారణంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. స్టార్టర్లలోని లోపం కారణంగా.. ఇంజిన్‌లో మంటలు చెలరేగే అవకాశం ఉంది. దీనిని పరిష్కరించడానికి రీకాల్ అవసరమని బీఎండబ్ల్యూ ఇంజనీర్లు చెబుతున్నారు. అనుకోని ప్రమాదం జరిగితే కంపెనీ ప్రతిష్టకు భంగం కలుగుతుంది. కాగా లోపభూయిష్ట బ్రేకింగ్ వ్యవస్థల కారణంగా గత సంవత్సరం కూడా కంపెనీ ఇలాంటి రీకాల్ జారీ చేయాల్సి వచ్చింది. ఈ సమస్య 2015 నుంచి 2021 మధ్య తయారైన బీఎండబ్ల్యూ చాలా మోడల్స్‌లో తలెత్తింది. తత్ఫలితంగా కంపెనీ అమెరికాలో 1,95,000 వాహనాలను, జర్మనీలో మరో 1,36,000 వాహనాలను మరమ్మతు చేయాల్సి ఉంది. అయితే ఈ సమస్య ఇండియాలోని కార్లలో కూడా తలెత్తుతుందా? లేదా అనేది అధికారికంగా వెలువడలేదు. అయితే కంపెనీ ఈ సమస్యను ఉచితంగానే పరిష్కరిస్తుంది.

## ఉద్యోగులకు టీసీఎస్ శుభవార్త

దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 650 మంది ఉద్యోగుల చేరికను ధృవీకరించింది. దాదాపు మూడు నెలలుగా చేరడంలో జాప్యం జరిగిన దాదాపు 650 మంది లేటరల్ హైరింగ్ ఆన్‌బోర్డింగ్‌ను కొనసాగిస్తామని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రకటించింది. ఈ అభ్యర్థులను ముందస్తు చేరిక ప్రక్రియలో పాల్గొనమని కంపెనీ కోరింది. మీడియా నివేదికల ప్రకారం, కొంతమంది అభ్యర్థులకు ఇప్పటికే అక్టోబర్ నెలలోనే జాయిన్ అవ్వడానికి అనుమతి ఇచ్చింది. ఆలస్యంగా చేరడం అభ్యర్థులలో, పరిశ్రమలో ఆందోళన కలిగించింది. %ఖజూ% ఇటీవల కొత్త బెంచ్ విధానాన్ని కూడా అమలు చేసింది. దీని కింద, ఉద్యోగులు సంవత్సరానికి గరిష్టంగా 35 రోజులు ప్రాజెక్ట్ కేటాయింపు లేకుండా గడపడానికి అనుమతి ఉంది. అయితే ప్రతి ఉద్యోగి 225 బిల్ చేయదగిన పని దినాలను పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ మార్పులు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ, కర్ణాటక కార్మిక శాఖ పర్యవేక్షణలో ఉన్నాయి. జూన్ 2025 నాటికి కంపెనీ మొత్తం ఉద్యోగుల సంఖ్య 613,069గా ఉంది. ఈ నెలలో %ఖజూ% తన ఉద్యోగులకు వార్షిక జీతాల పెంపును కూడా ప్రకటించింది. మార్చి 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరాన్ని కవర్ చేస్తూ సగటున 4.5–7% పెరుగుదలను ప్రకటించింది. ఇది మార్చి 2025 ఆర్థిక సంవత్సరం వరకు వర్తిస్తుంది. ఈ సవరణ జూనియర్ మరియు మిడ్–లెవల్ సిబ్బందిని, ఫ్రెషర్ స్థాయి నుండి గ్రేడ్ వరకు ప్రభావితం చేస్తుంది.

## రోజుకు 2.5జీబీ డేటా.. అన్‌లిమిటెడ్ కాల్స్: రూ.225 ప్లాన్




భారత ప్రభుత్వం యాజమాన్యంలోని టెలికాం ఆపరేటర్ 'భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్' , జియో ఎయిర్‌టెల్ వంటి ప్రైవేట్ టెలికాం దిగ్గజాలకు సవాలు విసురుతూ కేవలం రూ.225 ధరకే కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రారంభించింది. రూ.250 కంటే తక్కువ ధరకే అత్యుత్తమ ప్రయోజనాలను అందించడం ద్వారా ఎక్కువమంది వినియోగదారులను ఆకట్టుకునే చర్యలో భాగంగానే బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ తీసుకొచ్చింది. బీఎస్ఎన్ఎల్ ప్రవేశపెట్టిన రూ. 225 ప్లాన్.. 30 రోజులు చెల్లుబాటు అవుతుంది. అంటే రోజువారీ ఖర్చు రూ.7.50 అన్నమాట. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకోవడం ద్వారా వినియోగదారుడు రోజుకు 2.5 జీబీ హైస్పీడ్ డేటా, ఏ నెట్‌వర్క్‌కు అయినా.. అపరిమిత లోకల్ – ఎస్టీడీ కాలింగ్ లభిస్తుంది. రోజుకు 100 ఎస్ఎమ్ఎస్‌లు లభిస్తాయి. ఇన్ని ప్రయోజనాలను అందించే ఈ ప్లాన్.. ఇతర ప్రైవేట్ ఆపరేటర్స్ ప్లాన్స్ కంటే చౌక. రూ.199 ప్లాన్: ఈ ప్లాన్ వ్యాలిడిటీ 30 రోజులు. రోజుకు 2 జీబీ హై–స్పీడ్ డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్, వీటన్నింటితో పాటు రోజుకు 100 ఎస్ఎంఎస్‌లను కూడా అందిస్తుంది. దేశంలోని ఇతర టెలికాం సర్వీస్ ప్రొవైడర్లతో పోలిస్తే రూ .199 ప్లాన్ ఆర్థిక ప్రయోజనాలు, అధిక ప్రయోజనాలను కలిగి ఉందని పేర్కొంటూ బీఎస్ఎన్ఎల్ ఈ రీఛార్జ్ ప్యాక్‌ను ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "స్వదేశీ" 4+ స్టాక్‌ను ప్రారంభించారు. ఇది 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికత వైపు ఒక పెద్ద ముందడుగును సూచిస్తుంది. ఈ 4+ టెక్నాలజీని పూర్తిగా దేశీయ సాఫ్ట్‌వేర్ – హార్డ్‌వేర్‌పై నిర్మించారు. దీనిని భారతీయ కన్సార్టియం అభివృద్ధి చేసింది. దేశవ్యాప్తంగా దాదాపు 98,000 సైట్‌లలో 4+ సేవను విస్తరించాలనే లక్ష్యంతో దీనిని ప్రారంభించారు.

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
# టారిఫ్‌తో వృద్ధికి ముప్పే

కోల్‌కతా,: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలతో భారత్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. దేశీయ ఫార్మా ఎగుమతులపై 100 శాతం టారిఫ్‌లను విధిస్తూ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఫార్మా రంగ సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ఈ ప్రతీకార సుంకాలతో దేశీయ వృద్ధిరేటు కూడా ఢీలా పడే ప్రమాదం ఉన్నదని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అనుబంధ సంస్థయైన క్రిసిల్ ఇంటెలిజెన్స్ తన నివేదికలో వెల్లడించింది. సెప్టెంబర్ నెలకుగాను విడుదల చేసిన రిపోర్ట్‌లో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. దేశీయ వినిమయం భారీగా పుంజుకున్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు ఢీలా పడే ప్రమాదం ఉన్నదని హెచ్చరించింది. దేశీయ వస్తువులపై ట్రంప్ టారిఫ్ బాంబు వేయడంతో ఇప్పటికే ఢీలా పడిన పరిశ్రమ రంగాలు తాజాగా సుంకం విధించడంతో ఫార్మా రంగ సంస్థలపై తీవ్ర స్థాయిలో ప్రభావం చూపనున్నదని తన నివేదిక వెల్లడించింది. దీంతోపాటు దేశీయంగా పెట్టుబడులు పెట్టేవారు వెనుకంజ వేసే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొంది. అయినప్పటికీ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, వడ్డీరేట్ల కోతల ద్వారా దేశీయ వినిమయం పుంజుకోనుండటంతో వృద్ధికి బాటలు వేయనున్నదని అభిప్రాయపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత వృద్ధిరేటు ఐదు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి 7.8 శాతంగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 7.4 శాతం కంటే ఇది అధికం. అలాగే ధరల సూచీ 3.5 శాతానికి తగ్గుముఖం పట్టడంతో రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించడానికి వీలు పడనున్నదని, దీంతో వృద్ధి మరింత పరుగులు పెట్టే అవకాశాలు కూడా ఉన్నాయని తన నివేదికలో




వెల్లడించింది. అధిక వర్షపాతం ప్రభావాన్ని ఇంకా పూర్తిగా అంచనావేయనప్పటికీ, ఆరోగ్యకరమైన వ్యవసాయ వృద్ధితో ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుందని భావిస్తున్నట్టు వెల్లడించింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, కమోడిటీ ఉత్పత్తులు కూడా చౌక కావడం కూడా కలిసిరానున్నదని పేర్కొంది. వడ్డీ కోతలు రెండుసార్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వుబ్యాంక్ రెండు సార్లు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలున్నాయని తెలిపింది.




## ఆధార్ చార్జీల పెంపు....

ఆధార్‌కు సంబంధించి వివిధ సేవలకు వసూలు చేసే యూజర్ చార్జీలను ఆధార్ కార్డు జారీ సంస్థ యూఐడీఏఐ పెంచింది. కొత్త ఆధార్ కార్డుల జారీ సేవలను ఉచితంగానే కొనసాగిస్తూనే... గతంలో ఆధార్ కార్డులు పొందిన వారు తమ చిరునామా మార్చుకోవడం, నిర్ణీత వయసు వారు వేలిముద్రలను అప్‌డేట్ చేసుకోవడం వంటి సేవలకు మాత్రం చార్జీలను పెంచింది.

ఏడేళ్ల నుంచి 17 ఏళ్ల పైబడి వయసు వారు తమ ఆధార్‌లో వేలి ముద్రలను అప్‌డేట్ చేసుకోవాలంటే రూ.100 వసూలు చేస్తుండగా, ఆ మొత్తం రూ.125కు పెంచింది. చిరునామా మార్చుకోవడానికి రూ.50 చొప్పున వసూలు చేస్తుండగా, ఆ మొత్తాన్ని రూ.75కు పెంచింది. అక్టోబరు నుంచి పెరిగిన చార్జీలు అమలులోకి వస్తాయని పేర్కొంది. ఈ మేరకు యూఐడీఏఐ ప్రధాన కార్యాలయంలోని డిప్యూటీ డైరెక్టర్ హిమాన్షు దేశవ్యాప్తంగా అన్ని యూఐడీఏఐ ప్రాంతీయ కార్యాలయాలకు సమాచారం పంపారు.

## ఈ-కామర్స్‌లకు జీఎస్టీ జోష్

న్యూఢిల్లీ: ఈ–కామర్స్ సంస్థల విక్రయాలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి అనుగుణంగా అన్ని రకాల ఉత్పత్తుల ధరలు దిగిరావడంతో కొనుగోలుదారులు ఎగబడి కొనుగోళ్లు జరిపారు.వీటికి తోడు పలు ఈ–కామర్స్ సంస్థలు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించడంతో ఎలక్ట్రానిక్స్ అమ్మకాలు 23–25 శాతం వరకు పెరిగాయి.

జీఎస్టీ సంస్కరణలు ఈ నెల 22 నుంచి అమలులోకి రావడంతో అతిపెద్ద స్క్రీన్ టీవీలు, మధ్యస్థాయి ఫ్యాషన్, ఫర్నిచర్ ప్రయోజనాలు నేరుగా కొనుగోలుదారులకు బదలాయించడంతో వీటి ధరలు భారీగా తగ్గాయని మార్కెట్ రీసర్చ్ రెడ్‌సీర్ తాజాగా వెల్లడించింది. అతిపెద్ద టీవీలపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీంతో వీటి ధరలు 6–8 శాతం వరకు తగ్గాయి. రూ.2,500 లోపు ధర కలిగిన ఫ్యాషన్ వస్తువులపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించింది. దీంతో దుస్తులు, ఫర్నీచర్,ఈ పండుగ సీజన్ తొలి రెండు రోజుల్లో 38 కోట్ల మంది కస్టమర్లు సంప్రదించినట్లు అమెజాన్ ప్రకటించింది. 48 గంటల్లో 21 శాతం మంది కస్టమర్లు అధికమయ్యారని ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది.




Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwambhara.daily@gmail.com

# మందార పువ్వుల టీని రోజూ తాగితే ఇన్ని లాభాలు ఉన్నాయా..?



మందార పువ్వులను చాలా మంది దేవుడి పూజ కోసం వినియోగిస్తారు. లేదా ఆ పువ్వులతో ఇంట్లో అలంరరణలు చేస్తారు. అయితే ఆయుర్వేద పరంగా మందార పువ్వులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ పువ్వుల్లో ఉండే పోషకాలు మనకు కలిగే పలు వ్యాధులను నయం చేస్తాయని అంటున్నారు. మందార పువ్వుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రోగాలను తగ్గిస్తాయి. మందార పువ్వుల టీ పొడి మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీంతో టీ తయారు చేసుకుని తాగితే అనేక లాభాలు ఉంటాయి. ఈ పువ్వుల టీలో ఆంథో సయనిన్స్, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి రక్త నాళాలను వెడల్పుగా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..:** మందార పువ్వుల టీని రోజూ సేవిస్తుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. దీంతోపాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పువ్వుల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్, విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. అందువల్ల ఈ పువ్వులతో తయారు చేసిన టీ ని సేవిస్తుంటే శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడు తుంది. శరీరంలోని వాపులు తగ్గుతాయి. తీవ్రమైన, ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పువ్వుల్లో ఉండే సమ్మేళనాలు మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**లివర్ పనితీరుకు..:** మందార పువ్వులు లివర్ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ పువ్వుల టీని సేవిస్తుంటే లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. లివర్‌లోని టాక్సిన్లు బయటకు వెళ్లిపోతాయి. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఆ వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. లివర్ డ్యామేజ్ అవకుండా ఉంటుంది. అధిక బరువును తగ్గించేందుకు కూడా ఈ టీ ఎంతో మేలు చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు మందార పువ్వుల టీని రోజూ తాగుతుండాలి. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరకుండా ఉంటుంది.ఫలితంగా బరువు తగ్గుతారు. ఈ టీలో డైయురెటిక్ గుణాలుఉంటాయి. అందువల్ల శరీరంలోఅధికంగా ఉండేనీరు బయటకు పోతుంది. దీంతోబరువు తగ్గుతారు. అలాగే షుగర్ లెవల్స్ సైతం నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారు ఈ టీని రోజూ తాగుతుంటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**రోగ నిరోధక శక్తికి..:** మందార పువ్వుల టీలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు అయిన దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. మందార పువ్వుల్లో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఇంకా విటమిన్ సి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి చర్మ కణాలను రక్షిస్తాయి. చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. దీంతో చర్మ కాంతి పెరిగి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ పువ్వుల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు చర్మంపై ఉండే వాపులను తగ్గిస్తాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా మందార పువ్వుల టీని రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

ప్రతిరోజూ 7వేల అడుగులు నడిస్తే

# ఎన్ని ప్రయోజనాలో తెలుసా?

## అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి..!



నడక ఆరోగ్యానికి చాలా మంచిదనే విషయం అందరికీ తెలుసు. నడకతో అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడడం, బరువు తగ్గడం, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. తాజాగా ఓ అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ 7వేల అడుగులు వేయడం వల్ల క్యాన్సర్, డయాబెటిస్, డిప్రెషన్, డిమెన్షియా తదితర తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చని వెల్లడైంది. ఈ అధ్యయనం ప్రచురితమైంది. ప్రపంచవ్యాప్తంగా 1,60,000 మందికిపైగా చేసిన 57 పరిశోధనలను విశ్లేషించిన అనంతరం ఈ అధ్యయనం ఫలితాలను ప్రచురించారు.

**ఆరోగ్య ప్రయాజనాలు ఇవే..:** ఈ అధ్యయనం ప్రకారం రోజుకు కనీసం 7వేల అడుగులు నడిస్తే గుండెజబ్బులు తగ్గే అవకాశం 25తం ఉంటుంది. క్యాన్సర్ ప్రమాదం 6శాతం, టైప్-2 డయాబెటిస్ 14శాతం తగ్గుతుందని పేర్కొంది. డిమెన్షియా ప్రమాదం 38 శాతం, డిప్రెషన్ 22శాతం, కాలుజారిపడే ఘటనలు 28శాతం తగ్గుతుందని.. అంతేకాకుండా మరణం సంభవించే అవకాశాన్ని దాదాపు 50శాతం వరకు తగ్గించవచ్చని అధ్యయనం తెలిపింది. అయితే, ప్రస్తుతం రోజుకు 10వేల అడుగులు సాధారణంగా లక్ష్యమని.. అయితే, తక్కువ శారీకశ్రమ చేసే వారికి ఇది సాధ్యం కాకపోవచ్చు. అయితే, 7వేల అడుగులు మాత్రం ప్రతి ఒక్కరికీ నడవగలరని పరిశోధకులు పేర్కొంటున్నారు.

**పరిశోధకులు ఏమన్నారంటే..?:** ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాలయం %జష్ఠుతీశ్రీవం ్రావతీసెఱఅం జవత్‌వతీ%కి చెందిన ప్రొఫెసర్ డింగ్ డింగ్ మాట్లాడుతూ 10వేల అడుగులు నడవడం చురుగ్గా ఉన్న వ్యక్తులకు సరిపోతుందని.. కానీ, రోజుకు 7వేల అడుగులు నడవడం కూడా ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందన్నారు. ఇది సాధారణ వ్యక్తులకు కూడా సాధ్యమన లక్ష్యమని చెప్పారు. కేవలం 2వేల అడుగులు నడిచే వారి కంటే 4వేల అడుగులు నడిచే వారిలో మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు కనిపించాయన్నారు. కొన్ని సందర్భాల్లో.. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలున్న వారిలో 7వేల అడుగులకు మించి నడవడం వల్ల మేలు కలుగుతుందన్నారు. అయితే ఎక్కువ శాతం సమస్యలున్న వారిలో 7వేల అడుగులు నవడం ద్వారా మంచి ప్రయోజనాలు ఉన్నట్లు అధ్యయనంలో వెల్లడైందని తెలిపారు.

**పరిమితులపై పరిశోధకులు స్పందన..:** ఈ అధ్యయనంలో కొన్ని పరిమితులను సైతం పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా క్యాన్సర్, డిమెన్షియా వంటి అంశాల్లో వయసు ఆధారంగా విశ్లేషణలు తక్కువగా ఉండడం వల్ల కొంత ప్రభావం చూపిందని తెలిపారు. ఇప్పటికీ, రోజువారీ అడుగులను లెక్కించడం అనేది శారీరక వ్యాయామాన్ని కొలిచే సులభమైన మార్గమని పరిశోధకులు పేర్కొన్నారు. ఈ ఫలితాలు భవిష్యత్తులో ప్రజారోగ్య మార్గదర్శకాలను రూపొందించడంలో కీలకంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. నడకను ప్రోత్సహించేలా సాధ్యమైన, సమర్థవంతమైన పరిష్కారంగా ఈ అధ్యయనం నిలుస్తుందని పేర్కొంటున్నారు.

# ఈ సీజన్‌లో బొప్పాయి ఆకుల రసాన్ని రోజూ తాగాల్సిందే.. ఎందుకంటే..?



వర్షాకాలంలో మనకు అనేక వ్యాధులు వస్తుంటాయి. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులతోపాటు దోమల ద్వారా, కలుషిత ఆహారం, నీరు ద్వారా జ్వరాలు వస్తుంటాయి. ముఖ్యంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడుతుంటారు. సాధారణంగా రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటే ఈ వ్యాధులు మనల్ని ఏమీ చేయలేవు. కానీ రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధులకు చెందిన లక్షణాలు త్వరగా కనిపిస్తాయి. అలాగే ఈ రోగాల బారి నుంచి బయట పడేందుకు సమయం కూడా ఎక్కువగా పడుతుంది. కనుక ఈ సీజన్‌లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకోవాలి.


అలాంటి ఆహారాల్లో బొప్పాయి ఆకులు కూడా ఒకటి. బొప్పాయి ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో బొప్పాయి ఆకులు అద్భుతంగా పనిచేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బొప్పాయి ఆకుల రసాన్ని 5 నుంచి 10 ఎంఎల్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజనం చేసిన తరువాత తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగేందుకు..: విష జ్వరాల బారిన పడిన వారిలో సాధారణంగా ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోతుంది. డెంగీ వంటి వ్యాధులు వస్తే ప్లేట్‌లెట్లు ఇంకా ఎక్కువగా వేగంగా నశిస్తాయి. కనుక ప్లేట్‌లెట్లను పెంచేందుకు వైద్యులు మందులను ఇస్తారు. వాటితోపాటు బొప్పాయి ఆకుల రసాన్ని సేవించాల్సి ఉంటుంది. దీంతో ప్లేటె లెట్లు త్వరగా పెరుగుతాయి. జ్వరంలేదా వ్యాధి నుంచిత్వరగా కోలుకుంటారు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ప్లేట్‌లెట్లు పెరగడంతోపాటు డెంగీ నుంచి త్వరగా కోలుకోవచ్చని తేలింది. కనుక బొప్పాయి ఆకుల రసాన్ని సేవించాలి. ఈ రసాన్ని తాగితే జీర్ణ శక్తి సైతం పెరుగుతుంది. ఈ ఆకుల్లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గుతుంది. అలాగే ఇతర జీర్ణ సమస్యలు అయిన కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

గుండె ఆరోగ్యానికి..: బొప్పాయి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. విటమిన్ సి కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది కూడా యాంటీ ఆక్సిడెంట్ మాదిరిగానే పనిచేస్తుంది. ఈఆకుల్లో ఉండే విటమిన్ ఇ, బీటా కెరోటిన్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. బొప్పాయి ఆకుల్లో ఉండే సమ్మేళనాలు క్లోమ గ్రంథిలోని కణాలను ఉత్తేజం చేస్తాయి. దీంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను కూడా సరిగ్గా గ్రహించేలా చేస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి బొప్పాయి ఆకులు ఎంతగానో మేలు చేస్తాయి. రోజూ ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

లివర్ సమస్యలు ఉంటే..: బొప్పాయి ఆకుల రసంలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో లివర్ కణాలు సురక్షితంగా ఉంటాయి. లివర్‌లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. లివర్‌లోని కొవ్వును కరిగించుకోవచ్చు. బొప్పాయి ఆకుల్లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే క్యాన్సర్ కణాల పెరుగుదల ఆగిపోతుంది. దీంతో ప్రోస్టేట్, బ్రెస్ట్, పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకుల రసాన్ని తాగితే చర్మానికి సైతం ఎంతో మేలు జరుగుతుంది. చర్మ కాంతి పెరుగుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. బొప్పాయి ఆకుల రసం మంచిదే అయినప్పటికీ కొందరికి ఈ రసంపడదు. వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఆయుర్వేద వైద్యుల పర్యవేక్షణలో దీన్ని వాడుకోవాల్సి ఉంటుంది.

# పోషకాహారమే తీసుకుంటున్నారా..!



పోషకాహారం అంటే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్థాల కలయిక. ఇది జీవనానికి అవసరమైన శక్తి, పెరుగుదల ఆరోగ్యానికి మద్దతును అందిస్తుంది. పోషకాహారం ద్వారా మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. ముఖ్యంగా పిల్లల పెరుగుదలకు పోషకాహారం చాలా అవసరం. పోషకాహారం లోపం ఉంటే వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనియేయటానికి పోషకాలు అవసరం. మాంసకృత్తులు, పిండిపదార్థాలు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు వంటివి ఆరోగ్యానికి బాగా దోహదపడతాయి. అందుకే శృతిమించిన స్థాయిలో కేలరీలు లేదా ఒకే తరహా పోషకాన్ని అతిగా తీసుకోకుండా, వైవిధ్యభరితమైన ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. రోజు మొత్తంలో ఎంత బిజీగా ఉన్నా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కోసం ఎంతోకొంత సమయాన్ని కేటాయించాల్సిందే. ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. అనారోగ్యం భారినపడకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతి ఉండాలి. ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలి. ఏదీ అతిగా చేయకూడదు. తినకూడదు. తాగకూడదు. మనలో చాలామంది ఆకలి వేసినప్పుడు కడుపు నింపుకోవటానికి ఏది అందుబాటులో ఉంటే అది తినేస్తుంటాం. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల ఆహారాలను ప్రతిరోజూ తీసుకోవాలి. అలా చేస్తే ఆరోగ్యంగా ఉంటాం. ఆరోగ్యంగా ఉంటేనే మంచి నిద్ర పడుతుంది. అవసరమైన నిద్ర, సరైన ఆహారం ఇవే ఎక్కువ కాలం జీవించేలా చేస్తాయి. పోషకాహారం ఎందులో ఉందో తెలుసుకోవటం ఉత్తమం. కొన్ని రకాల ఆహారాల్లో ఎక్కువ పోషకాలుంటాయి. మరికొన్నింటిలో తక్కువగా ఉంటాయి. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనిచేయటానికి పోషకాలు అవసరం. పోషకాహారంలో ఉండే ముఖ్యమైన పోషకాలు అనేక రూపాల్లో దొరుకుతాయి.

కేలరీలు మించకుండా చూడాలిశరీరానికి శక్తి నిచ్చే ఆహారాన్ని తీసుకోవటం మేలు. మోతాదుకు మించి తీసుకోకూడదు. అంటే సరిపడా కేలరీలు ఉన్న ఆహారాన్నే తీసుకోవాలి. ఎన్ని కేలరీలు అవసరమనేది తెలుసుకుని తీసుకోవటం మంచిది. ఎందుకంటే బరువు తక్కువగా ఉన్న వారు ఎక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న వారు తక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుత జీవన విధానంలో సాధారణ బరువు ఉండే వారికి ప్రతిరోజు 1600 నుంచి 1800 కేలరీలు ఉండే ఆహారం అవసరం అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అనునిత్యం తాజాపండ్లతోపాటు డ్రైఫ్రూట్స్, పెరుగు పదార్థాలను తీసుకుంటే శరీరానికి ఫైబర్, ప్రొటీన్లతోపాటు మంచి కేలరీలు అందుతాయని సూచిస్తున్నారు.

జంక్‌ఫుడ్ వద్దే వద్దు: శరీరంలో కేలరీల శాతం ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించుకునేలా ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. ఇలాంటి వారు పంచదార, స్వీట్లు, ఫ్రైఫుడ్, కూల్‌డ్రింకులు, కేకులు, ఐస్‌క్రీములు, పిజ్జాలు, బర్గర్లు, ఆల్కాహాల్ వంటివి తీసుకోకూడదు. చిన్న పిల్లలకు పాలిచ్చే తల్లులు, గర్భవతులకు పోషకాలు అధికంగా అవసరం. అందువల్ల వారి ఆహారంలో ఎక్కువ కేలరీలు ఉండేలా చూడాలి. వారు పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి. మధుమేహం ఉన్న వారికి సరిపడా కేలరీలు ఉన్న ఆహారమే ఇవ్వాలి. టీబీ ఉన్న వారు అత్యధిక కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎవ్వరికి వారు తాము చేసే పనిని బట్టి కూడా కేలరీల అవసరం మారుతూ ఉంటుంది. ఎక్కువగా పనిచేసే వారు ప్రతిరోజూ 2200 కేలరీల ఆహారాన్ని తీసుకోవచ్చు.

సముపాళ్లల్లో అందుతున్నాయా?: ప్రతిఒక్కరూ తమ శరీరానికి సరిపడా శక్తి కావాలంటే తినే భోజనంలో పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు సముపాళ్లలో ఉండేలా చూసుకోవాలి. అతిగా వద్దు. ఏదైనా సరిపడా తీసుకోవటం ఉత్తమం. రోజూ తినే అన్నం, చపాతీలను ఏదో ఒక పప్పుతో కలిపి తీసుకుంటే మంచిది. పిండి పదార్థాలకు ప్రొటీన్‌ను జతచేసినట్లే అవుతుంది.

మాంసాహారమూ మంచిదే: శరీరానికి కావాల్సిన కేలరీలు మాంసాహారంలో అధిక మొత్తంలో ఉంటాయి. వీటిలో ఎక్కువగా ఉండే కొవ్వులు శరీరంలోకి చేరతాయి. ఇలా కొవ్వు శరీరంలోకి పేరుకుపోవటం అంత మంచిదికాదు. అందువల్ల వారానికి ఒకసారో%ా%లేదా రెండుసార్లో తినాలి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, ఎ,డి, ఇ విటమిన్లు, కొవ్వులు ఉండే కోడిగుడ్లను ఆహారంలో భాగంగా చేసుకోవటం మేలు. బ్రెడ్ కూడా అదనపు బలం కోసం తోడ్పడుతుంది. ఎప్పుడో జ్వరం వచ్చినప్పుడే కాకుండా దీన్ని రోజూ ఆహారంలో చేసుకోవటం కూడా మంచిదే. ప్రతి బ్రెడ్ స్లైస్‌లో 69 కేలరీలు ఉంటాయి.

మొలకెత్తే గింజలతోనూ మేలు: తాజా పండ్లతోపాటుగా మొలకెత్తిన గిరజలు తిన్నా శరీరానికి అదనపు



శక్తి చేకూరుతుంది. శాకాహారం తినేవారిలో బీ12 లోపం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు ఉసిరి, క్యారెట్, ఖర్జూరం వంటి డ్రైఫ్రూట్స్‌ను తీసుకుంటే రకరకాల పోషకాలు శరీరానికి లభిస్తాయి.

వాల్‌నట్స్ మంచివే: ప్రతిరోజూ సాయంత్రం పూట ఏదో ఒక పండును తినటం ఎంతైనా మంచిదే. ఆకలి తీరకపోతే చిప్స్, బిస్కెట్లు, కేకులు, మిర్చీ బజ్జీలు, ఉప్పు కలిపిన పదార్థాలు కొందరు తింటుంటారు. అయితే ఇలాంటి వాటికి బదులుగా బాదంపప్పు, పిస్తాపప్పు, జీడిపప్పు, వాల్‌నట్స్ లాంటివి తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇవే కాకుండా పెరుగుతో చేసిన పదార్థాలు, మజ్జిగ లాంటివి తీసుకుంటే శరీరానికి ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభించి అదనపు శక్తిని ఇస్తాయి. యాపిల్ పండుతోపాటు మరికొన్ని వాల్‌నట్స్ వంటివి తీసుకుంటే ఆకలితోపాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

శక్తినందించే సీజనల్ ఫ్రూట్స్: ఆయా సీజన్లలో వచ్చే తాజాపండ్లు తినడం ఎంతోమేలు. ప్రస్తుతం మామిడి, నేరేడు, పనస వంటి పండ్లు విరివిగా లభిస్తున్నాయి. ప్రతిఒక్కరూ ఉదయమో,సాయంత్రమో ఏదో ఒక సమయంలో రోజులో ఒకటో రెండో పండ్లు తీసుకోవటం ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215